అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 26 జూన్ 2026 పేజీలు : 04



# లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్ - రైళ్లలో నిద్రపోయే ప్రయాణీకులే టార్గెట్



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

హిందూపురం టౌన్ జూన్ 25 ప్రభాతవార్తైలు ప్రయాణికులే లక్ష్యంగా చేతివాటం ప్రదర్శిస్తున్న ఒక కిలాడీ దొంగను హిందూపూర్ రైల్వే పోలీ సులు అరెస్ట్ చేశారు. ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో వారి ల్యాప్‌టాప్‌లు, ఐఫోన్లు, ఖరీదైన వాచీలను దొంగిలించి బెంగళూరులో విక్ర యిస్తున్న నిందితుడిని చాకచక్యంగా అదు పులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమా రు 6 లక్షల రూపాయల విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు. ఇలా ఉన్నాయి. రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్రాష్ట్ర దొంగను గవర్న మెంట్ రైల్వే పోలీ సులు, ఆర్పిఎఫ్ బలగాలు సంయుక్తంగా అరెస్ట్ చేశాయి. శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం, కొడిగెనహళ్ళి గ్రామానికి చెందిన నాసిర్ ఖాన్ అనే వ్యక్తి రైళ్లలో దొంగతనాలు చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. ఈ నెల ఒకటో తేదీన హంపి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న భార్గవ కృష్ణ అనే బీటెక్ విద్యార్థికి చెందిన ఆసస్ టఫ్ గేమింగ్ ల్యాప్‌టాప్ బ్యాగ్ చోరీకి గురైంది. దీనిపై హిందూపూర్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో ఈరోజు, గుంతకల్లు రైల్వే డీఎస్పీ గారి పర్యవేక్షణలో.. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎస్. హారూన్ బాషా, కదిరి జి.ఆర్.పి ఎస్.ఐ బాలకృష్ణ, హిందూపురం ఆర్.పి.ఎఫ్ ఎస్.ఐ సాయినాథ్ మరియు వారి సిబ్బంది హిందూపూర్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాం నెంబర్ 3 వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడు నాసిర్ ఖాన్‌ను గుర్తించి పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించగా, అతడు పారిపోయేందుకు యత్నిం చాడు. అయితే పోలీసులు అతడిని వెంటాడి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు సంచలన నిజాలు ఒప్పుకున్నాడు. ధర్మవరం హిందూపూర్ మధ్య నడిచే హంపి ఎక్స్‌ప్రెస్‌లో అర్ధరాత్రి వేళ స్లీపర్ క్లాస్ ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో వారి విలువైన వస్తువులను కాజేస్తున్నట్లు అంగీకరించాడు. అలా దొంగిలించిన వస్తువులను తన ఇంట్లో దాచి బెంగళూరులో అమ్మేందుకు వెళ్తుండగా పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు 6 లక్షల రూపాయలకు పైగా ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు. రికవరీ చేసిన వస్తువుల్లో 06 ఖరీదైన ల్యాప్‌టాప్‌లు, 05 స్మార్ట్‌ఫోన్లు,సొనాటా, టైటన్, ఫాసిల్ బ్రాండ్లకు చెందిన ఖరీదైన వాచీలు, ఇయర్ బడ్స్ ఉన్నాయి.ప్రస్తుతం నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం గుంతకల్లులోని స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.













ఎర్ర చందనం డంప్ పై టాస్క్ ఫోర్స్ దాడి
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోండి 4>>







# అట్టహాసంగా జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సంఘం ప్రమాణ స్వీకారం

## - ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి టీజీ భరత్, జె.సి ప్రభాకర్‌రెడ్డి

## - పదవులు తీసుకున్న తరువాత సేవ చేయాలి



మాట్లాడుతున్న మంత్రి టిజి భరత్



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం



జె.సి ప్రభాకర్‌రెడ్డికి జ్ఞాపిక అందచేస్తున్న మంత్రి టిజి భరత్



మంత్రి టీజీ భరత్‌కు తాడిపత్రి పురాతన ఆలయాల మెమొంటో అందచేస్తున్న జె.సి

తాడిపత్రిఅర్బన్, జూన్ 25 ప్రభాతవార్త

ఆర్యవైశ్య సంఘం అనంతపురం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డితో పాటు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా తాడిపత్రికి చెందిన తలుపుల సురేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా జయవరం అశ్వత్థ రంగయ్యశ్రేష్టి, కోశాధికారిగా రేపాకుల వెంకటసుబ్బయ్యశ్రేష్టిలతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ అందరిని కలుపుకొని పోవాలని హాజరైన వక్తలు సూచించారు. ఆర్యవైశ్య జిల్లా సంఘంతో పాటు అనుబంధ సంఘాల ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళా మండలిగా ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన తలుపుల సురేంద్రనాథ్ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలుగా తాడిపత్రి ఆర్యవైశ్య సంఘం జిల్లాలో అన్ని కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నప్పటికి తాడిపత్రికి జిల్లా కమిటీ అధ్యక్షులుగా అవకాశం రాలేదన్నారు. తనకు జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వడానికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలు టీజీ వెంకటేష్ ఆయన కుమారుడు మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి పేరును మారుమోగేలా ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. తన పదవీకాలంలో జిల్లాలో ఆర్యవైశ్యులకు నూతన కార్యాలయాన్ని నిర్మిస్తానన్నారు. జిల్లాలో ఉన్న ఆర్యవైశ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానన్నారు. ఆర్యవైశ్య భవనానికి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి తన వంతు సహాయంగా విరాళాన్ని ప్రకటించారన్నారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభు త్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎక్కువ శాతం పదవులు ఆర్యవైశ్యులకే దక్కాయన్నారు. తనకు కీలకమైన భారీ పరిశ్రమల శాఖను కేటాయించిందన్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతంలో ఆర్యవైశ్యులను నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఎక్కువ మందిని నియమించడం జరిగిందన్నారు. పదవులు తీసుకున్నంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారని సేవ చేస్తేనే అందరి మన్ననలు పొందుతారన్నారు. మంచి కార్యక్రమాలు చేపడితే సంఘంలో గుర్తింపుతో పాటు సముచిత స్థానం దక్కుతుందన్నారు వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఈజీ అఫ్ డూయింగ్ బిజినెస్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వ్యాపార సంస్థలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి 21 రోజుల్లోపు అన్ని అనుమతులు వచ్చే విధంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. ఆర్యవైశ్యులు ఎక్కువగా వ్యాపారంలో ఉంటారని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల ఆర్యవైశ్య కమిటీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటే సమాజం ముందుకెళుతుందన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారకంగా ప్రకటించిందన్నారు. తిరుపతిలో ఉన్న సీతమ్మ ధార స్థల వివాదాన్ని ప్రభుత్వం పరిష్కరించి ఆర్యవైశ్యులకు అప్పగించిందన్నారు. రాజకీయాలకతీతంగా ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

**తాడిపత్రి ప్రజలకు క్రమశిక్షణ ఎక్కువ – జె.సి ప్రభాకర్ రెడ్డి**

తాడిపత్రి ప్రజలకు క్రమశిక్షణ ఎక్కువ అని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు అంటే తనకు విపరీతమైన అభిమానమని తమకు 40 సంవత్సరాల నుంచి వారి మద్దతు ఎక్కువగా లభిస్తోందన్నారు. నాయకత్వం తీసుకోవడం తప్పుకాదని, మంచి నిర్ణయాలు తీసుకొని మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న వారు తాము ఏమి చేయాలనుకుంటున్నారో అది చేసి చూపించాలన్నారు. మంచి కార్యక్రమాలు చేస్తే సమాజం బ్రహ్మరథం పడుతుందన్నారు. తాడిపత్రి అంటే ఏమిటో చేసి చూపించాలని జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సురేంద్రనాథ్‌కు సూచించారు. మనము ప్రజలకు ఉపయోగపడే పని చేసుకుంటూ పోతే ప్రజలు వెనకనే వస్తారన్నారు. మంత్రి టీజీ భరత్‌కు జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మెమొంటో అందచేసి సన్మానించగా, జె.సి ప్రభాకర్‌రెడ్డిని మంత్రి టీజీ భరత్, ఆర్యవైశ్య నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యకులు చిన్ని సత్యనారాయణశ్రేష్టి, రాష్ట్ర మహిళా అధ్యకురాలు రజని, కోశాధికారి సిద్ధ వెంకటసూర్యప్రకాష్‌రావుశ్రేష్టి, వాసవి సత్ర సముదాయాల గౌరవాధ్యక్షులు సిద్ధ నాగేశ్వర రావు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు శబరి వరప్రసాద్, అదనపు కార్యదర్శి కలవుల రాంకుమార్‌గుప్తా, ఎంఎల్‌సి పోతుల సునీత, రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అన్నం సాయి సునీత, ట్రెజరర్ గుండా నాగ సుప్రజా, కార్యదర్శి బలభద్ర, మనోజ్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు టంగుటూరు నాగభూషణశ్రేష్టి, గుం తకల్లు అధ్యక్షులు గోప జగదీష్‌గుప్తా, గుత్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీకాంత్‌గుప్తా, జిల్లా గౌరవా ధ్యక్షులు సిరుగుప్ప వెంకటేశ్వర్లుశ్రేష్టి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అదనపు కార్యదర్శిలు కుప్పం రత్నమయ్య, వంకదారి చిన్న మద్దిలేటి, బచ్చు ఆనంద్‌గుప్తా, ఉపాధ్యక్షులు బైసాని వెంకటశేషఫణి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, నాయకులు జయవరం రామచంద్రయ్య, కుల్లూరు సుబ్రహ్మణ్యం, రామసుబ్రహ్మణ్యం, చిన్ని రాంబాబు, సుధాకర్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు... అమిలినేని

## కృష్ణా జలాల కోసం కళ్యాణదుర్గం ప్రజల ఆశలు

## బీటీపీ-కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు పూర్తి కోసం ఎదురుచూపులు



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్నో దశాబ్దాలుగా కరవుతో పోరాడుతున్న ప్రాంతంగా గుర్తింపు పొందింది. వర్షాధార వ్యవసాయ ంపైనే ఆధారపడిన రైతాంగం తరచూ పంటల నష్టాలను ఎదుర్కొంటూ జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో శాశ్వత సాగునీటి పరిష్కారం కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఈ ఆశలకు రూపకల్పనగా 2018లో అప్పటి ప్రభుత్వం సుమారు రూ.968 కోట్ల వ్యయంతో బీటీపీ-కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టును ఆమోదించింది. ఈ ప్రాజెక్టు ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించి వేలాది ఎకరాలకు జీవం పోయాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే రాజకీయ, పరిపాలనా పరిస్థితుల కారణంగా ప్రాజెక్టు పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేకపోయాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన అమిలినేని సురేంద్రబాబు ఈ ప్రాజెక్టును తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ప్రకటించారు. ఎన్నికల సమయంలోనే చెరువులకు సాగునీరు అందించి కరవును తగ్గించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికార బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తదితరుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి నిధుల సమీకరణకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు అమలులో భూసేకరణ, సాంకేతిక అనుమతులు, నిధుల విడుదల వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రక్రియలు వేగవంతమైతే పనులు మరింత త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని ఇంజినీరింగ్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం కాలువ నిర్మాణానికి సంబంధించిన పలు పనులు కొనసాగుతుండగా, ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం లభిస్తే ప్రాజెక్టు పురోగతి మరింత వేగం అందుకునే అవకాశముంది. కళ్యాణ దుర్గం ప్రజల ఆకాంక్ష ఒక్కటే. కృష్ణా జలాలు తమ చెరువులను చేరుకోవాలని, వ్యవసాయ భూములు పచ్చగా మారాలని, వలస వెళ్లిన రైతు కుటుంబాలు తిరిగి స్వగ్రామాలకు చేరుకోవాలని వారు కోరుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేవలం సాగునీరు మాత్రమే కాదు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు.రాష్ట్ర ప్రభుత్వం కరవు ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో బీటీపీ-కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు వేగంగా మంజూరు చేసి పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు, రైతు కూలీలు, ప్రజాప్రతి నిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కరవు నేలపై కృష్ణా జలాలు పరవళ్లు తొక్కే రోజు కోసం కళ్యాణదుర్గం ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతి నిధులు, అధికా రులు సమన్వ యంతో ముందుకు సాగితే ఈ ప్రాంత చరిత్రలో బీటీపీ-కు ందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు ఒక మైలు రాయిగా నిలిచే అవకాశం ఉందని స్థానికులు విశ్వసిస్తున్నారు.


















02ATP27.qxd:02ATP27.qxd 26/06/26 10:45 PM Page 1



## బోరంపల్లి పాలిటెక్నిక్‌లో పాలిసెట్2026 కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

### - విద్యార్థుల సర్టిఫికెట్ల ఆన్‌లైన్ పరిశీలన



పాలిసెట్2026 కౌన్సిలింగ్ సందర్భంగా విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ తిప్పేస్వామి, కళాశాల సిబ్బంది.

**కళ్యాణదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ పాలిసెట్2026 కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. తిప్పేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది నుంచి సర్టిఫికెట్ల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తు న్నట్లు వెల్లడించారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, వాటి పరిశీలన మరియు ధ్రువీకరణ కూడా ఆన్‌లైన్ ద్వారానే పూర్తవుతుందని చెప్పారు. దీంతో విద్యార్థులు నేరుగా హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. మొదటి దశ కౌన్సిలింగ్‌లో భాగంగా జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు న్నారు. జూన్ 25 నుంచి జూలై 1 వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ వెరిఫికేషన్‌లో ఏవైనా తప్పులు, మొబైల్ నంబర్ మార్పులు లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఎదురైతే విద్యార్థులు తమ ర్యాంకులకు అనుగుణంగా కేటాయించిన తేదీల్లో సంబంధిత హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించవచ్చన్నారు. హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లే వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను వెంట తీసుకెళ్లాలని సూచించారు. సర్టిఫికెట్ పరిశీలన పూర్తయిన విద్యార్థులు జూన్ 29 నుంచి జూలై 3 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అవసరమైతే జూలై 4న ఒక రోజు పాటు ఆప్షన్ల సవరణకు అవకాశం ఉంటుందన్నారు. జూలై 6న సీట్ల కేటాయింపు జరగనుండగా, సీట్లు పొందిన విద్యార్థులు జూలై 7 నుంచి 10వ తేదీలోపు సంబంధిత కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. కౌన్సిలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మరియు సహాయం కోసం విద్యార్థులు 9505504207, 9346402280 నంబర్లను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తిప్పేస్వామి తెలిపారు.

## దీపికా నాయకత్వంలో పనిచేయాలని జగన్ చెప్పలేదు

### ఫేక్ ప్రచారాన్ని ఖండించిన కె.వి.ఆర్.

**హిందూపురం జూన్ 25 ప్రభాతవార్త**



కొండూరు వేణుగోపాల రెడ్డి

హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చిన ప్రస్తుత ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి నాయకత్వం కింద పనిచేయా లని వైసీపీ అధినేత తనకు వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని ఆ పార్టీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవిలో వైసీపీ నుంచి మద్దన జయప్ప లేదా నీలూరు వెంకటరాముడు లాంటి మంచి వ్యక్తులను కూర్చోబెట్టాలని తన అభిప్రాయమని స్పష్టం చేశారు. తాను మున్సిపల్ చైర్మన్ పదవి ఆశిస్తున్నానని ఇన్చార్జ్ వర్గీయులు తప్పుడు ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. పార్టీ అధినేత జగన్ ను రెండు రోజుల క్రితం కలిసేందుకు తనంతట తానుగా వెళ్లలేదని పార్టీ పెద్దలు పిలిస్తేనే వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైసిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, తనపై సస్పెన్షన్ ఎత్తివేసి సముచిత స్థానం కల్పించి పనిచేయమని ఆదేశిస్తే అర్ధరాత్రి అయినా కూడా క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా ముందుకు వస్తానన్నారు. ముఖ్యంగా హిందూపురంలో పార్టీని గబ్బు పట్టించిన దీపికా వేణురెడ్డి కాకుండా సమర్థులైన వారికి ఇంచార్జ్ పదవి ఇస్తే కలిసి పనిచేయడానికి సిద్ధమేనని ఏ పదవి ఆశించకుండా నిస్వార్థంగా పార్టీకి సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.

## పల్లె జనం మధ్య...నరసింహుని నయా విగ్రహ ప్రతిష్ఠ

**-కన్నుల పండుగలా...నరసింహుని విగ్రహ పునః ప్రతిష్ఠ వేడుకలు**

**-కర్ణాటక పీఠాధిపతి....సచ్చిదానందసరస్వతి చేతుల మీదుగా పూజలు**

**-4వ రోజు పునః ప్రతిష్ఠతో వేడుకలు ముగింపు**

**-భక్తిశ్రద్ధల మధ్య పండుగ వాతావరణంలో నార్సింపల్లి**

**-వేలాదిమందికి అన్నదానం, భక్తి భావం ఉట్టిపడేలా డ్రామా కార్యక్రమాలు**



సుందరంగా ముస్తాబైన మూలవిరాట్ ,ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 25 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామంలో అతి పవిత్రమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 22 నుంచి 25 వరకు ఆలయ పూజల్లో భాగంగా అఖండ దీపారాధన, గంగపూజ, గణపతి పూజ, రక్షాబంధన, నవగ్రహ హోమాలు, విమాన గోపుర పూజ కలశ స్థాపన, పూర్ణకుంభ స్వాగతం, ముగింపు రోజు గురువారం బ్రహ్మా లగ్నంలో విగ్రహా పునః ప్రతిష్ట కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం మధ్య వేద పండితులు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు గ్రామంలో మామిడి తోరణాలు అరటి దిమ్మెలతో అలంకరించడంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ముగింపు రోజు రాత్రి గ్రామ ప్రజల మధ్య భక్తి భావం ఉట్టిపడేలా డ్రామా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో గ్రామానికి చెందిన పెయ్యాల రామలింగారెడ్డి, పెయ్యాల శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితోపాటు గ్రామ పెద్దలు సమీప ప్రాంత గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దముష్టూరు గ్రామంలో పర్యటించిన జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

**-నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయం, వివిధ పనుల పరిశీలన**

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త**



పెద్దముష్టూరు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) విజయలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో 40 లక్షల రూపాయల ఆర్‌జీఎస్‌ఏ ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పీఎం ఏజీవై పథకం కింద రెండవ విడతలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీలను పరిశీలించారు. జెడ్పీ సీఈవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో సుజాత, పంచాయతీ కార్యదర్శులు అషేర్‌బాబు, రమణకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హారీష్, కాంట్రాక్టర్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పీఎంఏజీవై కింద నూతనంగా వేసిన సీసీ రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

## మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాల కణేకల్‌లో అవగాహన కార్యక్రమం**

**కణేకల్, జూన్ 25 ప్రభాతవార్త:**



యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ. ఆంజనేయులు పేర్కొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల, కణేకల్‌లో గురువారం "మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఇ. ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ అధికారులు సహకారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం, కుటుంబాలు మరియు సమాజంపై పడే దుష్పరిణామాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి అక్రమ రవాణాను అరికట్టడంలో విద్యార్థులు చైతన్యవంతులుగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఈగల్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.కే. రవినాయక్, ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్లు ఎస్. అన్వర్ బాషా, సి. నాగప్రసాద్, అధ్యాపకులు వై. రామాంజనేయులు, వి. ధనుంజయ, పణి భూషణ్ రాజు, బి. వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.

## మానవత్వం చాటుకున్న విద్యుత్ ఉద్యోగులు

**తోటి ఉద్యోగికి రూ 75,000 ఆర్థిక సాయం**

**హిందూపురం, జూన్ 25 ప్రభాతవార్త**



శ్రీనాథ్ కుటుంబ సభ్యులకు విరాళం అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

అనారోగ్యంతో బాధపడుతూ కష్టాల్లో ఉన్న తోటి ఉద్యోగిని ఆదుకుని హిందూపురం డివిజన్ విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. హిందూపురం విద్యుత్ డివిజన్ పరిధిలోని డివన్ సెక్షన్‌లో శ్రీనాథ్ అనే యువకుడు జూనియర్ లైన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే, గత రెండు నెలల క్రితం శ్రీనాథ్ హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. గత రెండు మాసాలుగా ఆసుపత్రి ఖర్చులు భరిస్తూ, శ్రీనాథ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయం హిందూపురం డివిజన్ విద్యుత్ ఉద్యోగుల దృష్టికి వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తోటి ఉద్యోగిని, అతడి కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని విద్యుత్ సిబ్బంది సంకల్పించారు. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ అధికారులు, లైన్‌మెన్లు, తోటి సిబ్బంది అంతా కలిసి తమ వంతుగా విరాళాలు సేకరించారు. ఇలా సేకరించిన డెబ్బై ఐదు వేల రూపాయల నగదును శ్రీనాథ్ చికిత్స ఖర్చుల నిమిత్తం, ఆసరాగా నిలిచేందుకు గురువారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు మాట్లాడుతూ శ్రీనాథ్ త్వరగా కోలుకుని, మళ్లీ తమతో కలిసి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, శ్రీనాథ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా ఏఐఎస్‌బి ఆవిర్భావ దినోత్సవం

**- పతాకావిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరరెడ్డి**



వేడుకల్లో పాల్గొన్న ఏఐఎస్‌బి విద్యార్థి సంఘం నాయకులు

**లేపాక్షి, జూన్ 25 ప్రభాతవార్త**

లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బి) 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై ఏఐఎస్‌బి నిరంతరం పోరాడుతుందన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్ఫూర్తితో నిరంతరం విద్యా సమస్యలపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేతాజీ ఆశయాలను ఆయన కొనియాడారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ఈ సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి విద్యార్థి సంఘం నాయకులు పవన్, నితిన్, హరీష్, వెంకటేష్, సాయి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' ఇంటింటి సర్వేలో నిబంధనలు ఉపసంహరించాలి

**-విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

2002 ఓటరు జాబితా సవరణ ఆధారంగా జరుగుతున్న సర్-2026 ఇంటింటి సర్వేలో పెట్టిన పలు నిబంధనలను కేంద్ర ఎన్నికల సంఘం ఉపసంహరించుకోవాలని దీని కారణంగా ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉపాధ్యక్షులు బ్యాళ్ల శివప్రసాద్, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు అబ్బాస్ రహిమాన్, పార్టీ పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, నాయకులు షోయబ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో గురువారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నత ప్రాథమిక హక్కు ఓటు హక్కు పరిరక్షించబడాలన్నారు. సర్ సర్వే సమగ్రంగా, ప్రక్షాళన దిశగా ప్రశాంతంగా జరుగాలని అంతేగాని జనంలో భయాందోళనలు సృష్టించరాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మోదీ ప్రభుత్వంతో కుమ్మక్కై కిరాతకమైన ప్రక్రియను చేపట్టగా సుప్రీం కోర్టు ఆమోదముద్ర వేసిందన్నారు. ఎన్నికల కమీషన్ రాజ్యాంగ బద్ధంగా సక్రమించిన అధికారాలను దుర్వినియోగం చేసి ఓటర్ల జాబితాను పాలకవర్గానికి అనుకూలమైన రీతిలో సిద్ధం చేయడానికి నడుం బిగించిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ లాంటి ప్రక్రియ మునుపెన్నడూ జరుగలేదని ఈ ప్రక్రియకు చట్టరీత్యా ఆధారం లేదని, రాజ్యాంగ విరుద్ధమని సర్ సర్వే లోపభూయిష్టంగా ఉందన్నారు. సర్ ప్రక్రియపట్ల ఇప్పుడు అన్ని పార్టీలు, సామాన్య ప్రజల్లోనూ గంధరగోలం నెలకొందని ప్రతిపక్ష పార్టీలు ఈ విధానంపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ఒక సర్వే ప్రకారం జనాభాలో 11శాతం మంది అంటే సుమారు 15 కోట్ల మంది 2020-21 నాటికి ఉపాధి సంబంధిత కారణాలవల్ల తమ పుట్టిన రాష్ట్రాలను వదిలి వెళ్లారన్నారు. సర్ కారణంగా వలస కార్మికులు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, నిరక్షరాస్యులైన పౌరులు, వివాహం తర్వాత చిరునామా మారే మహిళలు, సంచార జాతుల ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన అత్యున్నత ప్రాథమిక హక్కు ఓటు హక్కును నిలబెట్టుకోవడం కోసం రెండు దశాబ్దాల క్రితం నాటి కాగితాల కోసం పౌరులను వీధులపాలు చేయడం ఏకపక్ష అప్రజాస్వామిక నిర్ణయమన్నారు. ఓటరు జాబితాను ఒక నిర్దిష్ట రాజకీయ అజెండా కోసం, ప్రతిపక్షాల ఓట్లను గల్లంతు చేయడానికి వాడుకుంటున్నారా అన్న అనుమానం సామాన్య ప్రజల్లో కలుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో మరొకమారు సమావేశం ఏర్పాటు చేసి పారదర్శకంగా సరళమైన, అందరికీ ఆమోద యోగ్యమైన విధానాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు.

## మత్తుతో కుటుంబాలు నాశనం



మాట్లాడుతున్న ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్

**రాయదుర్గం జూన్ 25 ప్రభాతవార్త**

మత్తు పదార్థాలు అలవాటు పడిన యువత తో పాటి తన కుటుంబాలు కూడా నాశనం అవుతాయని ఎక్సైజ్ సీఐ మహేష్ పేర్కొన్నారు గురువారం స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సహదేవుడు మాట్లాడుతూ, మత్తు పదార్థాల అలవాటుకు లోనైనప్పుడు యువత నాకు, నా కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది వస్తుంది? నా కుటుంబం రోడ్డున పడుతుందా? అని ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజానికి బాగా తెలిసిన కుటుంబాల్లోని వారు కూడా డ్రగ్స్ కేసుల్లో పడి మంచి భవిష్యత్తుని కూడా నాశనము చేసుకున్న సందర్భాలు మనం గమనిస్తున్నామనీ , కనుక మీరు సమ వయస్కుల ఒత్తిడి ద్వారా మీరు పొరపాటున డ్రగ్స్ కు అలవాటు పడితే మీ జీవితాన్ని కోల్పోయినట్లే అవుతుంది. మీరంతా మైనారిటీ తీరిన వారే కనుక ఏవైనా తప్పులు చేసి చట్టం తెలియదంటే ప్రయోజనం ఉండదనీ, తగు జాగ్రత్త పరులై ,మంచి భవిష్యత్తు కై చదువుల పైన దృష్టి సారించి దురాలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్య అతిథి రాయదుర్గం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ గారు మాట్లాడుతూ అందరితో సెల్ ఫోన్లు ఉంటాయని సోషల్ మీడియా ఫాలో అవుతూ ఉంటారని డ్రగ్స్ కు సంబంధించిన విషయాలు మీకు తెలుస్తూ ఉంటాయని మనదేశంలో కూడా డ్రగ్స్ మాఫియా కొంతమంది మానసిక ఒత్తిడిని ఆసరాగా చేసుకుని కృత్రిమ పద్ధతుల్లో డ్రగ్స్ ని తయారు చేసి వారికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అలాగే కొన్ని ఉగ్రవాద సంస్థలు కూడా భారతదేశానికి వ్యతిరేకంగా అదేపనిగా ప్రజలని డ్రగ్స్ కు ఆడిట్ చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నారు. విద్యార్థులు ఎవరైనా పొరపాటున డ్రగ్స్ కి అలవాటు పడితే జీవితాన్ని ,కుటుంబాన్ని, భవిష్యత్తుని పోగొట్టుకున్నట్టే. భారతదేశంలో దాదాపు ఒకటిన్నర కోటి మంది డ్రగ్స్ అడిక్ట్స్ ఉన్నారని, ప్రతి సంవత్సరము ఒకటిన్నర లక్ష మంది దాకా ప్రాణాలు వీటి కారణంగా పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె. లక్ష్మీనారాయణ, జి సి.వీ. ప్రసాద్, ఎం. లక్ష్మీనారాయణ, నాగరాజా రెడ్డి, ప్రశాంత్, వినోద్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ. సి.దొడ్డ నాగప్ప, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పురుషోత్తం, కవీంద్ర, లాలు భాష, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , ఎన్సిసి క్యాడేట్లు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాపురంలో లాలు స్వామి వేడుకలు

**కనేకల్లు జూన్ 25 ప్రభాతవార్త**



పూజలు అందుకుంటున్న పీర్ల దేవుళ్ళు

కణేకల్ మండల పరిధిలోని ఎన్. హనుమాపురం గ్రామంలో వెలసిన లాలు స్వామి పీర్ల మొహరం వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. మొహరం ఉత్సవాల ఎనిమిదో రోజున స్వామివారికి పానకాల సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కణేకల్ మండలంతో పాటు పొరుగు కర్ణాటక రాష్ట్రం, అనంతపురం జిల్లా తదితర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివస్తున్నారని పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు . మొహరం వేడుకల తొమ్మిదో రోజున నిర్వహించే స్వామివారి అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమానికి కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా భక్తులు సహకరించాలని కమిటీ సభ్యులు మరియు పోలీసులు విజ్ఞప్తి చేశారు.



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

## 100 లక్ష్యంగా పోలియో జరిగేలా చర్యలు తీసుకోండి -వైద్యధికారి రాజేష్ కుమార్

**బ్రహ్మసముద్రం జూన్ 25 ప్రభాతవార్త**



పల్స్ పోలియో కార్యక్రమం దృశ్యం

మండలంలో 28వ తేదీన ఆదివారం నుండి పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలియజేశారు. మండలంలో ఉన్న వైద్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలతో స్థానిక స్త్రీ శక్తి భవనంలో పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందించాలని తెలిపారు. మొదటి రోజే బూత్ లో 100 లక్ష్యం చేరుకోవాలని తెలిపారు. ఉదయం ఏడు గంటలకి పోలియో బూత్ లో స్థానిక నాయకుల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మొదలుపెట్టాలని తెలియజేశారు. మొదటిరోజు పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉన్నవారికి రెండవరోజు ఇంటిదగ్గర వేయాలని తెలిపారు. మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 6003 మంది ఉన్నారని మొదటి రోజే ఆదివారం పోలియో బూత్ లో 100 లక్ష్యం సాధించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం ముగిశాక నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో ఆదివారం అనినినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై మండల అధికారులతో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, పి హెచ్ ఎన్ ఆదిబయమ్మ, హెల్త్ సూపర్వైజర్ రామలక్ష్మి, అంగన్వాడీ సూపర్ వైజర్ అంజినమ్మ, హెల్త్ అసిస్టెంట్ లు జాన్సన్, ప్రతాప్ రెడ్డి, మురళి, నారాయణ,ఆనంద్, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

**డి.హిరెహాళ్ జూన్ 25 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేఘన

ఎదురెదురుగ రెండు ద్విచక్ర వాహనాలు గుద్దుకున్న రోడ్డు ప్రమాదంలో యువతి గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. గురువారం డి.హిరెహాళ్ మండల పరిధిలోని రాయదుర్గం నుండి బళ్ళారి కి వెళ్లే ప్రధాన రహదారి పై పెన్నమ్మనహళ్లి గేటు వద్ద ద్విచక్ర వాహనాల ఢీకొన్న సంఘటనలో యువతి మేఘన కు కాలు విరిగి గాయపడినట్లు హడగలి గ్రామ ప్రజలు తెలిపారు. ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మొలకాల్మూరు తాలూకా బొమ్మదేవరహళ్లి గ్రామానికి చెందిన బాధితరాలు కుటుంబ సభ్యుల తో కలిసి మండల పరిధిలోని పాతహడగలి గ్రామంలో మొహరం వేడుకలు అనంతరం స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఆమె కుడి కాలు విరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితరాలతో పాటు ఉన్న చిన్నారి సహన స్వల్ప గాయాల పాలైనట్లు వారు తెలిపారు. గాయపడిన వారిని స్థానికులు చికిత్స కోసం వెంటనే బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మండల పరిధిలోని గొడిసెలపల్లి గ్రామానికి చెందిన కార్తిక్ మండల పరిధిలోని జాజరకల్లుకు వెళుతుండగ ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బాధితురాలి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనినట్లు ప్రత్యక్ష స్థానికుల ద్వారా తెలిసింది. మరిన్ని వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## పశుపతినాథుని దేవాలయంపై పోలీసుల నిర్లక్ష్యం తగదు

**రాయదుర్గం జూన్ 25 ప్రభాతవార్త**

రాయదుర్గం మండలం చలం గొల్లలదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రసిద్ధి చెందిన,పశుపతి నాథ ఆలయం విషయంలో మండల పోలీస్ అధికారుల నిర్లక్ష్యం తగదని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్లపల్లె రాజేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు దేశంలోనే అరుదైన ఆలయం రాయదుర్గం ప్రాంతంలో ఉండడం చాలా గొప్ప విషయమని అయితే ఈ ఆలయం పదేపదే గుప్తనిధుల వేటగాళ్ల చేతిలో ధ్వంసం కాబడుతుండడం అత్యంత బాధాకరమన్నారు. ఈ దేవస్థానంపై గుప్తనిధుల వేటగాళ్లు పదేపదే తవ్వకాలతో శిథిలం చేస్తున్న కూడా అటు ప్రభుత్వం గానీ ఇటు పోలీసులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంత ప్రజలు కూడా ఆలయంలో పదేపదే గుప్త నిధులు తవ్వకాలతో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు ఇకనుండి అయినా ఇలాంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళల పిల్లలు నో సూసైడ్ అంశంపై అవగాహన కార్యక్రమం

**బెలుగుప్ప జూన్ 25ప్రభాత వార్త**





అనంతపురం జిల్లా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న నో సూసైడ్ కార్యక్రమంలో భాగంగా జూన్ నెల కార్యాచరణ ప్రకారం సో మహిళాభివృద్ధి శిశుసంక్షేమ సాధికారత అధికారి శ్రీమతి శశికళ మేడం గారి ఆదేశాల మేరకు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ బి ఎన్ డాక్టర్ శ్రీదేవి మేడమ్ గారి అధ్వర్యంలో బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు మహిళలు పిల్లలు నోసూసైడ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులు మాట్లాడుతూ జీవితం అమూల్యం సమస్యలకు పరిష్కారం ఆత్మహత్య కాదు ఆత్మహత్య అనేది ఒక వ్యక్తి ప్రాణాలను తీసుకోవడమే ఇదే ప్రతి కుటుంబంలో వ్యక్తిగతంగా సామాజిక సమస్యగా సరైన సమయంలో సాయం అందితే ఆత్మహత్యను నివారించవచ్చు మానసిక ఒత్తిడి కుటుంబ కలహాలు ఆర్థిక సమస్యలు విద్యా ఒత్తిడి ఉద్యోగ సమస్యలు వ్యసనాలు ఒంటరితనము నిరాశ నిశ్చయత వలన ఆత్మహత్య చేసుకుంటూ ఉన్నారు అంగని వాడి సిబ్బంది పాత్ర ప్రమాదంలో ఉన్న వ్యక్తులు గుర్తించడం కుటుంబాలతో మాట్లాడడం అవసరమైన సేవలను అనుసంధానం చేయడం వారి సమస్యలను పరిష్కారం కు నైపుణ్యాలు ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ధైర్యాన్ని కల్పించడంలోనూ వారిని ప్రోత్సహించాలి నిర్వహిస్తున్నాం జూన్ 15 నుండి జూలై 15 వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈకార్యక్రమంలో ఎస్సై శివ తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున లక్ష్మీబాయి అంగన్వాడిసూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# రుణమనే అవకాశాన్ని ఆశయంగా మార్చుకోండి

**: ఏపీజీబీ రుణ విస్తరణ కార్యక్రమానికి పోటెత్తిన మహిళలు**
**: ఒకేరోజు రూ. 11 కోట్ల రుణం మంజూరు చేసిన ఏపీజీబీ**



ప్రసంగిస్తున్న ఏపీజీబీ జీఎమ్ శ్రీదేవి



ఏపీజీబీ అధికారుల చేతుల మీదుగా జేసీబీకి రుణ వితరణ



రుణ విస్తరణ కార్యక్రమానికి హాజరైన మహిళలు

యాడికి(తాడిపత్రి), జూన్ 25, ప్రభాతవార్తః

రుణమనేది రుణగ్రహీత అభివృద్ధికి, ఆదాయ పెంపుకు మంచి అవకాశమని, ఆ అవకాశాన్ని ఆశయంగా మార్చుకుంటే బ్యాంకు రుణాలు సద్వినియోగం అయినట్లేనని ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. స్థానిక స్టేట్ బ్యాంకు వెనుక ప్రదేశంలో స్థానిక ఏపీజీబీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రుణ విస్తరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా జేసీబీ, ట్రాక్టర్లతో పాటు మహిళా సంఘాలకు రూ.11 కోట్లు రుణాలు అందజేశారు. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ రుణాలు, ఎంఎస్ఎంఈ, వ్యాపార, వాహన రుణాల కింద ఇంత పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేసినట్లు జీఎమ్ తెలిపారు.

ప్రాంతీయ మేనేజర్ రవిమోహన్ మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజల అవసరాలను తీర్చేందుకు ఏపీజీబీ వివిధ రకాల రుణ పథకాలను అందిస్తోందని, తమ జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవాలనుకునే వారికి ఇవి గొప్ప అవకా శాలని వివరించారు.సిబిల్ స్కోర్ అనేది మీ రుణాల చెల్లింపు తీరును తెలియజేస్తుందని, తద్వారా రుణా లు పొందే అవకాశాలు మెరుగవుతాయని ఆర్వోఎస్ఎమ్ శ్రీధర్ అన్నా రు. 1998లో గ్రామీణ బ్యాంకుగానూ, ఆ తర్వా త ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుగానూ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగానూ రూపాంతరం చెందినప్పటికీ ఖాతాదారుల ఆదరణ అంతకం తకు పెరుగుతుండటం, ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున ఖాతాదారులు, మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరవడం హర్షిం చదగ్గ విషయమని ఆయన తెలిపారు. రాయలచెరువు శాఖ విశ్వసనీయతను విస్తృతం చేసిన సీనియర్ మేనేజర్ జయశంకర్ మాట్లాడుతూ రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో రుణాలు పొందే అవకాశాలు మరింత పెరుగుతాయని చెప్పారు. రుణగ్రహీతలు చెల్లింపుల విషయంలో పాటించే క్రమశిక్షణ వారి ఆర్థికాభివృ ద్ధితో పాటు బ్యాంకు కూడా పురోభివృద్ధి సాధిస్తుందని వివరించారు. ఒకేరోజు ఒకే శాఖ ద్వారా ఇంత పెద్ద మొత్తంలో రుణాలు అందజే యడం బ్యాంకు చరిత్రలోనే మొట్టమొదటిది కావడం గర్వించదగ్గ విషయమని జయశంకర్ అన్నారు.ఈ బ్యాంకు కార్యక్రమానికి రాజకీయ సభను తలదన్నేలా మహిళలు హాజరుకా వడం విశేషం. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు రాజు, వినోద్‌కు మార్, స్వాతి, సురేష్, గుప్తేష్, ఏపీఎం చంద్రశేఖర్, బ్యాంకు కర స్పాండెం ట్‌లు రాంప్రసాద్, పురు షోత్తం, ఉదయ్ కుమార్, రాకేష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మెసెంజర్ రాజశేఖర్, యానిమేటరు ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సాగునీటి ప్రాజెక్టుల్లో పూడిక తీతకు కేంద్రం భారీ ప్రణాళిక

**- మూడు రాష్ట్రాల సీఎంలు ఇక్కడ కలవడం చారిత్రాత్మకం - కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్.పాటిల్ వెల్లడి**



టిబి డ్యాం గేట్లను ప్రారంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ జల శక్తి మంత్రి కెఆర్.పాటిల్, మూడు రాష్ట్రాల సీఎంలు



ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి, మూడు రాష్ట్రాల సీఎంలు



ఐక్యమత్యాన్ని చాటుతున్న కేంద్ర మంత్రి, ముగ్గురు సీఎంలు, ఇతర మంత్రులు



ఒకే వాహనంలో ప్రయాణిస్తున్న కేంద్ర మంత్రి ముగ్గురు సీఎంలు

అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో

దేశ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడిక తీసి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళిక చేపడుతోందని కేంద్ర ప్రభుత్వ జల శక్తి మ ంత్రి సిఆర్ పాటిల్ వెల్లడించారు. గురువారం కర్ణాటకలోని టిబి డ్యాం నూతన గేట్లను ముగ్గురు ముఖ్యమంత్రులతో కలిసి ప్రారంభించిన తర్వాత జరిగిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తుంగభద్ర జలా శయంలో పూడిక పేరుకుపోవడంతో ఘననీయంగా నీటి నిల్వ తగ్గిపో యిందన్నారు.

ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ఈ ప్రాజెక్టులో పూడిక తీయాల్సి న అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు సాంకేతిక సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని పూడిక తీసే బాధ్యత ఆయా రాష్ట్రాలదేనని ఆయన చెప్పారు. గతంలో తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి నీటి పంపిణీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండేవని సిఆర్ పాటిల్ గుర్తు చేశారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణా టక రాష్ట్ర ముఖ్యమంత్రులు ఇక్కడ కలుసుకోవడం సంతోషించ దగ్గ విషయ మన్నారు. భారత దేశంలో జాతీయ రహదారులను అనుసంధా నించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటోం దని, అదే విధంగా దేశంలో సాగు నీటి ప్రాజెక్టుల నీటిని అనుసంధా నించేం దుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుం టోందని, ప్రధాని నరేంద్ర మోదీ ఇందుకు ప్రత్యేక శ్రద్ధ చూపు తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలం గాణ, కర్ణాటక ముఖ్య మం త్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి, డి.కె. శివకుమార్ లతో పాటు ఏపి మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తోపాటు కర్ణా టక, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతకు మంగళం..నమ్మకానికి తిలోదకం..!



తహసీల్దార్ కార్యాలయం ప్రధాన ద్వారం



చరవాణీలకు అనుమతి లేదంటూ హెచ్చరిక

యాడికి(తాడిపత్రి), జూన్25, ప్రభాతవార్తః

ప్రజాసేవలో తరించే అధికారులు పారదర్శక పాలనకు, తమకు ప్రజలకు మధ్య నమ్మకానికి పెద్దపీట వేస్తారు. తమ పనితీరు గతి తప్పినప్పుడే పార దర్శకతకు, నమ్మకానికి అధికారులు చరమగీతం పాడతారు. ఇలాంటి అధికా రులే తమ గదిలోకి వచ్చే ప్రజలను, బాధితులను, నాయకులను చరవాణీలు తీసుకొని రావడాన్ని వారిస్తుంటారు. ఇలాంటి సంస్కృతి ఎక్కువగా పోలీసు అధికారుల్లో ఉంటోంది. మెజారిటీ పోలీసు స్టేషన్లలో ఎస్పై స్థాయి నుంచి డీఎస్పీ స్థాయి అధికారి వరకు ఎవరిని కలవడానికి వెళ్లినా సందర్శకుల చరవాణీలు వారి గది బయటనే పెట్టి వెళ్లాల్సి వస్తోంది. చివరికి ఇందుకు పాత్రికేయులు కూడా మినహాయింపు కాదు. ఇలాంటి పరిస్థితి అధికారులకు, ప్రజలకు మధ్య నమ్మకాన్ని, పారదర్శకతను ప్రశ్నార్థ కంగా మారుస్తోంది. అధికారులు నిజాయితీగా పనిచేసినప్పుడు ఇలాంటి షరతులు ఎందుకోనని జనం చర్చించుకుంటున్నారు. పోలీసు శాఖలో మౌఖిక ఆదేశాలే ఇలా అమలవుతుంటాయి. కానీ ఎక్కడా గమనిక అంటూ హెచ్చరి కలు ప్రదర్శించరు. కానీ యాడికి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏకంగా చరవాణీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు అనుమతి లేనిదే తహసీల్దార్ గదిలోకి తీసుకొని రాకూడదంటూ ప్రధాన ద్వారం వద్ద ప్రదర్శించడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. తాము ఏదైనా నోరుజారితేనో..తమ ప్రవర్తన అదుపు తప్పితేనో..ఎక్కడ బయట పడిపోతామోననే ఉద్దేశంతోనే ఇలా రాశారేమోనని జనం చర్చించుకుంటు న్నారు. రాను రాను అధికారులకు, ప్రజలకు మధ్య నమ్మకం సన్నగిల్లడమే గాక పారద ర్శకతకు కూడా మంగళం పాడుతున్నారంటూ ఈ రాతలను ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**- విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేస్తాం - హెరిటేజ్ సంస్థ ఎండి నారా భువనేశ్వరి**



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న నారా భువనేశ్వరి



నారా భువనేశ్వరిని సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 25 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని కుర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం హెరిటేజ్ సంస్థ ఎండి నారా భువనేశ్వరి పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, బెల్టులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హెరిటేజ్ సంస్థ గ్రామీణ ప్రాంతాల విద్యాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ప్రతి ఏటా పాఠశాలల అభివృద్ధికి నిధులను వెచ్చిస్తోందన్నారు. ఇందులో భాగంగానే కుర్లపల్లి ప్రాథమిక పాఠశాల అదనపు గదులతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిందని ఆమె పేర్కొ న్నారు. అనంతరం నారా భువనేశ్వరిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అనంతలో తొలి ఎఐ ఆధారిత పాఠశాల హారైజన్ వ్యాలీ ఫ్యూచర్ స్కూల్ ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సంస్థ చైర్మన్ సి. సోమశేఖర రెడ్డి



ప్రజెంటేషన్ చేస్తున్న కరస్పాండెంట్ సి.చక్రధర్ రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జూన్ 25 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో అత్యాధునిక సాంకేతికతతో, కృత్రిమ మేధస్సు ఎఐ ఆధారిత విద్యా విధానాన్ని అందించే తొలి విద్యాసంస్థ హారైజన్ వ్యాలీ ఫ్యూచర్ స్కూల్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ పాఠశాలను సంస్థ చైర్మన్ సి.సోమశేఖర రెడ్డి, కరస్పాండెంట్ సి.చక్రధర రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సి.సోమశేఖర రెడ్డి మాట్లాడు తూ.. విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎఐ, రోబోటిక్స్, డిజిటల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. నేటి ప్రపంచం వేగంగా సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతోందని దానికి అనుగుణంగా విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయడం మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

కరస్పా ండెంట్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో చోటుచేసు కుంటున్న సాంకేతిక మార్పులను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొ నేలా తీర్చిదిద్దేందుకు ఈ పాఠశాల ప్రత్యేకంగా రూపుదిద్దుకుందని పేర్కొ న్నారు. ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ బోధన విధానాలు, అనుభ వాత్మక విద్యా కార్యక్రమాలు, ఎఐ ఆధారిత అభ్యాస పద్ధతులు ఈ పాఠ శాల ప్రత్యే కతలని వివరించారు. అంతే కాకుండా విద్యార్థులు కేవలం పాఠ్య పుస్త కాలకే పరిమితం కాకుండా, సాంకేతిక పరి జ్ఞానాన్ని అర్థం చేసుకొని సృజనాత్మకంగా ఉపయోగిం చగలగాలని అం దుకోసం మా పాఠశాలలో స్మార్ట్ క్లాస్‌రూమ్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందు బాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.రామసుబ్బమ్మ, వి.హిమబిందు, ప్రిన్సిపాల్ పి.రేఖ,రాఘవ్ ఫౌండేషన్ రవి కుమార్ మాదభూషి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో డ్రోన్లతో నిఘా



డ్రోన్ల సాయంతో తీసిన చిత్రంలో భక్తుల రద్దీ



గూగూడు పరిసర ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు ఖాకీల వలయంలో గూగూడు

అనంతపురం క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త

ప్రసిద్ధి గాంచిన గూగూడు కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్స వాలు పోలీసుల వలయంలో కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఉత్స వాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. క్షేత్ర పరిధిలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

**డ్రోన్ కెమెరాల నిఘా కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ :** భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తున్నారు. ఉత్స వ ప్రాంగణాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు, గ్రామ పరిసరాలు, ప్రధాన రహదారులపై డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచారు. **సిసిటివి కెమెరాలు :** క్షేత్రంలోని ప్రతి కదలికను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి సిబ్బంది 24/7 నిశితంగా పరిశీలిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్లను క్రమబద్ధీకరిస్తూ, ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేశారు. ఉత్స వాల వేళ భక్తులు తమ విలువైన నగలు, పర్సులు, మొబైల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భక్తులు, ఉత్స వ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహక రించి, బ్రహ్మోత్స వాలను విజయ వంతం చేయాలని పోలీసుల విజ్ఞప్తి చేసారు.

# పంచాయతీలో నిధులు ఫుల్ వీధుల్లో వెలుగు నిల్

**తాడిమర్రి పంచాయతీలో అంధకారం - తిరుమలాపురం,ఇందిరమ్మ కాలనీలో వెలగని వీధిలైట్లు - విష పురుగులసంచారంతో బెంబేలెత్తుతున్న జనాలు - వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వేడుకుంటున్న గ్రామస్తులు**



అంధకారంలో మోదుగులకుంట గ్రామం



తాడిమర్రి ఇందిరమ్మ కాలనీలో వెలగని వీధి దీపాలు

తాడిమర్రి జూన్ 25 (ప్రభాతవార్త )

తాడిమర్రి పంచాయతీ పరిధిలోని తిరుమలాపురం (మోదుగులకుంట) మరియు మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో అంధకారం నెలకొంది.గత కొన్నాళ్లుగా ఆ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చీకటి పడితే చాలు ఎక్కడపడితే అక్కడ విషపురు గులు సంచరిస్తుండడంతో పాటు దేవాలయాల్లో దొంగ తనాలు ఎక్కువగా జరుగుతుండడంతో ప్రజలు బయటికి రావాలంటేనే భయభాంతులకు గురవుతు న్నారు.మోదుగుల కుంట గ్రామానికి దగ్గర లోనే చిత్రావతి రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ఉండడం వల్ల ఆ నీటిలో నుండి పాములు, తేళ్లు వంటి విష పురుగులు గ్రామంలోకి ప్రవేశిస్తున్నాయని గ్రామ స్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కాలనీలో వీధిలైట్లు లేకపోవడంతో కాలనీవాసుల అవస్థలు వర్ణనాతీతంగా తయారయ్యాయి. పరిసర ప్రాం తాలన్నీముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో విష సర్పాలు ఎక్కువగా సంచరిస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ మధ్య కాలంలో మండలంలోని అనేక గ్రామాలలో దొంగల బెడద కూడా ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలంటేనే భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో పంచాయతీ నిధుల ద్వారా కొన్నిచోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేసినప్పటికీ మోదుగులకుంట, తాడిమర్రి ఇందిరమ్మ కాలనీలో మాత్రం ఏ ఒక్క చోట కూడా వీధి లైట్లు వేయకపో వడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత ప్రాంతా ల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజల బాధలను తీర్చాలని కోరుచున్నారు.మారక శివారెడ్డి మోదుగులకుంట గ్రామం తాడి మర్రి మండలం మా ఊరిలో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వీధిలైట్లు ఇప్పుడు పని చేయకపోవడంతో మా గ్రామం అంధకారంలో ఉంది. గ్రామ ప్రజలు విషపురుగులతో సహవాసం చేస్తున్నట్టు అనిపిస్తుంది. వర్షాకాలం బయటకు వెళ్లాలం టేనే భయాం దోళనలతో వెళ్లాల్సి వస్తుంది. అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేసి మా కష్టాలు తీర్చాలని కోరుచున్నాము.

# ఓటర్ల జాబితాలో....పొరపాట్లకు తావొద్దు

**- అర్హులకు న్యాయం జరిగేలా....సవరణ సమర్థవంతంగా చేయండి**
**- సర్ పై గోరంట్ల పార్టీ కార్యాలయంలో...సమీక్ష నిర్వహించిన మంత్రి సవితమ్మ**



మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు

గోరంట్ల, జూన్ 25 ప్రభాతవార్త

గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం పై రాష్ట్ర బిసి సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలంలోని ప్రతి బూత్ పరిధిలో జరుగుతున్న సర్ కార్యక్రమాల పురోగతిని బూత్ వారీగా సమీక్షించి, ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల అంశాలపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి బాధ్యులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, నిమ్మల శ్రీధర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, రవిమోహన్, నాగేనాయక్, చింతా రామచంద్రారెడ్డి, జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, గిరిధర్‌గౌడ్, అజం తుల్లా, చింతా భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, రవీంద్రనాయక్, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు లక్ష్మీపతి, ఆగిశం నాగరాజు, ప్రతాప్, మల్లాపల్లి నరేష్, కలగేరి గంగిరెడ్డి, మల్లాపల్లి మహమ్మద్, రోహిత్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, సుభహన్, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీ కిట్టు జన్మదిన వేడుకలు



టిడి కిట్టు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

నల్లమాడ జూన్ ప్రభాతవార్త,

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు టి డి కృష్ణ సుమన్ రెడ్డి (టిడి కిట్టు) జన్మదిన వేడుకలు నల్లమాడలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో టిడి కిట్టు యువ సైన్యం ఆధ్వర్యంలో కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లమాడలో ఉచితంగా తాగునీరు అంది స్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకుంటూ, ప్రజాసేవే పరమావధిగా దూసుకెళ్తున్నారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కదిరి సాని ప్రకాష్, గణేష్, నంద, రఫీ, షబ్బీర్, వీరాంజి, లక్ష్మీనారాయణ, ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చూపెట్టి.. విధులు ఎగ్గొట్టి

**కొందరు సిబ్బందికి పనిభారం మరికొందరికి పనిలేక ఖాళీ పలువురు వేళకు హాజరు కాని వైనం - ఎప్పుడొ స్తారో..ఎక్కడుంటారో సర్వేలు, ఫీల్డ్, ఇతర పనులంటూ ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి - పూర్తి స్థాయిలో అందని సేవలు - వ్యవస్థపై పర్యవేక్షణ లోపం - ప్రభాత వార్త పరిశీలనలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి**

రొళ్ల జూన్ 25(ప్రభాత వార్త):

గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ గాడితప్పుతోంది. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో.. ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో సచివాలయంలో 10 8 మంది ఉద్యోగులు ఉండాలి.. కానీ ఏ సచివాలయ ంలో చూసినా ఇద్దరో,ముగ్గురో అందు బాటులో ఉంటు న్నారు.సర్వేల పేరుచెప్పి బయటికి వెళ్లిపోతు న్నారు.మరికొందరు ముఖహాజరు విధానాన్ని దుర్వినియోగం చేస్తూ.. విధులకు డుమ్మా కొడుతు న్నారు. సచివాలయ పరిధిలోకి వచ్చి చరవాణి ద్వారా ముఖ హాజరు వేసుకుని..ఉడాయిస్తున్నారు. మరికొందరు ఇళ్ల నుంచే హాజరు వేసుకుంటుండగా.. కొందరైతే తోటి సిబ్బందికి వీడియోకాల్ చేసి ఆ చిత్రం ఆధారంగా ముఖ హాజరు నమోదు చేసుకుంటూ విధులకు ఎగనామం పెడుతుండటం గమనార్హం. అటు సర్వేలు పూర్తి చేయక.. ఇటు సచివాలయంలో అందుబాటులో లేకుండా తప్పించుకు తిరుగుతునా పట్టించుకునే వారు కరవయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వాటి ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు.అనేకచోట్ల సిబ్బంది సమయపాలన పాటించడం లేదు.ఎప్పుడు విధులకుహాజరవుతున్నారో..ఎప్పుడు బయటకు వెళ్తున్నారో తెలియని పరిస్థితి.కొన్ని సచివాలయాల్లో అరకొరగానే ఉద్యోగులు కనిపిస్తున్నారు. కొంతమంది సెలవు పై వెళ్లగా మరి కొందరు విధులకు డుమ్మా కొడుతున్నారు.దీంతో వివిధ పనులపై వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.మొత్తంగా మండలంలో సచివాలయ వ్యవస్థపై పర్యవేక్షణ కొరవడింది.గురువారం రొళ్ల మండలంలో పలు సచివాలయాలను ప్రభాత వార్త విజిట్ చేసింది.ఈ నేపథ్యంలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.మండలంలోని వట్టే బెట్ట సచివాలయంను పరిశీలిం చగా మొత్తంగా 7 మంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా ..గురువారం చేసిన ప్రభాత వార్త పరిశీలనలో ఉదయం 10:5 గం టలు దాటిన ఒక్కరంటే ఒక్కరు కూడా సచివాలయంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో కాన రాలేదు.మరోవైపు సాయంత్రం చేసిన పరిశీలనలో 4గంటలకే సచివాలయంకి తాళం వేసి వెళ్ళిపోయారు. మండలంలో కొన్నిచోట్ల ఉద్యోగులు హాజరు వేయించుకుని సర్వేల పేరుతో బయటకు వెళ్లిపోతున్నట్టు తెలుస్తోంది. ఫిషరీస్,వెటర్నరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పనులు తక్కువగా ఉన్నాయి.ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సర్వే యర్లను అదనపు పనులకు నియమిస్తున్నారు.దాంతో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నదీ స్పష్టత లేదు.కొన్ని శాఖల సిబ్బందిపై పనిభారం పడుతోంది.మిగిలిన కొందరికి ఎటువంటి పని భారం ఉండడం లేదు.తాపీగా సచివాలయాలకు వచ్చి రోజుకు ఒకరో..ఇద్దరో ప్రజలు వస్తే వారితో మాట్లాడి ఇంటికి వెళ్ళిపోతు న్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు .కొందరు సిబ్బంది మాత్రం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చడంతో పాటు వివిధ సర్వేలతో సతమతమవుతున్నారు. చాలాచోట్ల సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు.దీనిపై స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు ను వివరణ కోరగా.. సచివాలయ సిబ్బంది అంతా వివిధ రకాల సర్వేల్లో క్షేత్రస్థాయిలో ఉన్నారనీ చెప్పుకొచ్చారు.ప్రజలు సర్వేకు సహకరించడం లేద న్న ఓ సచివాలయం ఉద్యోగి సచివాలయ ఉద్యోగులు తరచూ నిర్వహిస్తున్న వివిధ సర్వేల వల్ల ప్రజల నుంచి సరైన స్పందన లభించడం లేదంటూ అదే సచివాలయ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.ఈ సర్వే తో సమయానికి అనుగుణంగా సచివాలయానికి రాలేక మరోవైపు ప్రజలకు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. ఓటీపీలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**CHANGE OF NAME**

I, CHITRALA NAGABHUSHANA (old name) S/o RAMA SWAMY residing at 4-273, OC colony, N.Venkatampalli,Nagasamudram, Ananthapuramu, 515401, A.P. Changing my name from CHITRALA NAGABHUSHANA (old name) to **CHITRALA NAGABHUSHANAM** (new name). Hence forth, I am being **CHITRALA NAGABHUSHANAM** for all transaction

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **149 to 193/and 15th FC and GF/ 2025-26/TO** |
| 2. | Scope of work | Providing of BT Rods, Road Improvement, CC Road, Tractors, Central Lighting Compound Wall |
| 3. | No. of Works | **43 Nos.** |
| 4. | Estimate Cost Ranging | **Rs. 4.15 to 78.00 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

# మాకు పది టీఎంసీల నీళ్లు రావాలి

- రాష్ట్రాల మధ్య నీటి సమస్యను కేంద్రమంత్రి సిఆర్ పాటిల్ పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను
- ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 25, (ప్రభాతవార్త బ్యూరో)**

తుంగభద్ర జలాల్లో మాకు ఇంకా పది టీఎంసీల నీళ్లు రావాల్సి ఉందని, రాష్ట్రాల మధ్య ఉన్న జలాల సమస్యను కేంద్రమంత్రి సి ఆర్ పాటిల్ పరిష్కరిస్తారని ఆశిస్తున్నానని, ఇది చారిత్రాత్మకంగా నిలిచిపోయే రోజు అవుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.. కర్ణాటకలోని టీబీ డ్యాం వద్ద కొప్పల్ జిల్లా మునీరాబాద్ వద్ద టీబీ డ్యాం గేట్ల ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ ఏపీ , కర్ణాటక ముఖ్యమంత్రిలు, ఇతర రాష్ట్ర మంత్రులు, నీటి పాదాల అధికారులతో పాల్గొన్న బహిరంగలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు .ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది. ఇది 33 గేట్ల పునరుద్ధరణ కార్యక్రమం కాదు.. మూడు తరాల సమస్యను పరిష్కరించే కార్యక్రమం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. లక్షలాది మంది రైతుల సమస్యలను ఈ గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. సీఆర్ పాటిల్ కేంద్ర జలశక్తి మంత్రి మూడు రాష్ట్రాల సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారిస్తారని నమ్ముతున్నా .గద్వాల, అలంపూర్, పాలమూరు జిల్లా ప్రాంతంలో రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్డీఎస్) కు కేటాయించిన 17.9 టీఎంసీల నీళ్లలో కేవలం 5 నుంచి 6 టీఎంసీలే మా రైతాంగం వాడుకుంటోంది . దాదాపు 10 టీఎంసీల నీళ్లు మాకు రావడంలేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తుంగభద్రలో మట్టి పేరుకుపోవడం, నీటి కేటాయింపుల సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సమావేశంలో నిర్ణయించుకున్నాం . కచ్చితంగా ఈరోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. పంచాయితీ కావాలా సమస్య పరిష్కారం కావాలా అంటే నేను పరిష్కారమే కోరుకుంటా. రాజకీయాలకు అతీతంగా తుంగభద్ర నదీ ఒడ్డున జరిగిన చర్చలు గొప్ప నిర్ణయంగా మారబోతోంది అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు ఇది శాశ్వత పరిష్కారం చూపుతుందని నమ్ముతున్నా . మైసూరు రాజులే రైతుల కోసం యుద్ధాన్ని వీడి పరిష్కారం కోసం ముందుకొచ్చారు. రైతులకోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇందుకు తుంగభద్ర సమావేశంతో మొదటి అడుగు పడిందని భావిస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.. ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృతంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటకలో నళిని ప్రాజెక్టు విషయం, టీబీ డ్యాంలో పూడికతీత తదితర సమస్యలు చర్చించామని వెల్లడించారు. టీబీ డ్యాంలో పూడిక పేరుకుపోవడం వల్ల 33 టీఎంసీల నీటిని వినియోగించుకోలేకపోతున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తుంగభద్ర డామ్ నూతన గేట్లను ఆంధ్ర ,కర్ణాటక రాష్ట్రాల సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ , తదితరు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఓటర్ల జాబితా ఖచ్చితత్వంతో కూడిన, పారదర్శకమైన రీతిలో రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమా న్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 15 నుండి బిఎల్వోలు ఇంటింటికి సందర్శిస్తున్నారని, ప్రజలు అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటినీ సందర్శించి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం ను ఇస్తున్నారని, బిఎల్వోలు ఇచ్చిన ఫారంలను నింపి తిరిగి బిఎల్ఓ లకు ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు.

# ఎపి-కర్ణాటక-తెంగాణల సీఎంల సమావేశం ఓ చారిత్రాత్మకం

- గంగా, కావేరి నదుల అనుసంధానంతో భారత్ అన్ స్టాపబుల్ - తుంగభద్ర గేట్ల పునరుద్ధరణతో రైతుల ప్రయోజనాలు కాపాడారు - కర్ణాటకలోని హొస్పేట బహిరంగ సభలో ఏపి సీఎం చంద్రబాబు - కేంద్ర జల శక్తి మంత్రి టిఆర్.పాటిల్, కర్ణాటక, తెలంగాణ సీఎంలతో కలిసి టిబి డ్యాం క్రష్‌గేట్లను ప్రారంభించిన ఏపి సీఎం



సమావేశంలో మాట్లాడుతున్న ఏపి సీఎం చంద్రబాబునాయుడు



పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి, మూడు రాష్ట్రాల సీఎంలు

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో**

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర జల శక్తి మంత్రి టిఆర్. పాటిల్ నేతృత్వంలో ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. గురువారం గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపి సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం డికె.శివకుమార్, కేంద్ర మంత్రి టిఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాంలో 19 నెంబర్ గేటును సీఎం చంద్రబాబు, 18వ గేట్‌ను కర్ణాటక సీఎం డికె.శివకుమార్, 17వ గేట్‌ను కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్, 20వ గేట్‌ను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్.పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్ట్, జలాల వినియోగంపై సమావేశం అయ్యారు. 3 రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కర్ణాటకలోని టిబి డ్యాం వద్ద కలవడం, రైతుల ప్రయోజనాలపై కలిసి చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంలోని మన మంతా ఒక్కటేనని రైతులప్రయోజనాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యాం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గురువారం తుంగభద్ర జలాశయం సమీపంలోని ఒప్పల్ జిల్లా మునిరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా టిబి డ్యాం ప్రాజెక్టుకు సంబంధించి 51 కోట్ల వ్యయంతో 33 కొత్త గేట్లను ఏపి, కర్ణాటక రాష్ట్ర 2024లో 19వ గేటు కొట్టుకుపోయినప్పుడు స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామన్నారు. ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామన్నారు. ఈ ప్రక్రియలో ఏపి, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పని చేశాయని వెల్లడించారు. తుంగభద్ర నది చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ విజయనగర సామ్రాజ్యానికి, హంపికి, తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంభ ఆలయం, హంపి విరుపాక్షి ఆలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వంటి పున్యక్షేత్రాలు ఈ నది వెలిశాయని సీఎం చంద్రబాబు అన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. కెన్-బెత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారత దేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలు అవుతోందని, అదే తరహాలో గోదావరి నదుల అనుసంధానం జరిగితే ఏపి, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. 1983లో ప్రధానితోపాటు నలుగురు సీఎంలు కలిసి తమిళనాడుకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని, ఉమ్మడి ఏపి, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 సీటీఎంసీల అందించామని ఆయన గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో జలాశాయాలకు నీటి ప్రభావం తగ్గుతోందని, నీటి వనరులను పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపి మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.





సీఎం చంద్రబాబును సన్మానిస్తున్న కేంద్ర మంత్రి, పక్కన కర్ణాటక, తెలంగాణ సీఎంలు , కేంద్ర మంత్రి, మూడు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు కలిసిన దృశ్యం

# ముగ్గురు సీఎంలు ఏమి చర్చించారబ్బా..?

- టీబీ డ్యాంలో పూడికతీతకు కీలకంగా నిర్ణయం ?
- సీఎంల సమావేశంలో నళినీ ప్రాజెక్టు కు అనుమతి ఇవ్వాలి కర్ణాటక సీఎం
- నళిని ప్రాజెక్టు పై ఏపీ, తెలంగాణ సీఎం లు ఎలా స్పందించారు?
- ఆసక్తిగా టీబీ డ్యాం వద్ద సీఎంల సమావేశం



**అనంతపురం, జూన్ 25, (ప్రభాత వార్త బ్యూరో)**

ఆంధ్ర కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం వద్ద కేంద్ర జనశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ సమక్షంలో ఏపీ,, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రిలు గురువారం కలుసుకోవడం, పలు విషయాలు చర్చించుకోవడం ఆసక్తికరంగా మారింది. దాదాపు రెండు గంటలసేపు అంటే మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు ముగ్గురు సీఎంలు కలిసి ఉండడం, ఎలక్ట్రిక్ వాహనంపై అందరూ కలిసి ప్రయాణం చేయడం, టీబీ డ్యాం పై తిరగడం , గెలిపాడు వద్ద ఏర్పాటు చేసిన గదిలో ప్రత్యేకంగా సమావేశం కావడం రాజకీయాల్లో చర్చి అంశమైంది. తుంగభద్ర జలాశయం సంబంధించి, తుంగభద్ర జనాల వివాదం సంబంధించి ఏదైనా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో భద్రా నదిపై నళిని ప్రాజెక్టును ఇలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక ప్రభుత్వం శరవేగంగా నిర్మిస్తున్న విషయం తెలిసింది. గురువారం జరిగిన సీఎంల సమావేశంలో తుంగభద్ర జలాలను అధికారికంగా వాడుకునే విధంగా నళిని ప్రాజెక్టుకు తుంగభద్ర బోర్డులో అనుమతి ఇవ్వాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అడిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక రైతు ప్రయోజనాల కోసం ఇందుకు అనుమతి ఇవ్వాలని, ఈ విషయంలో ఏపీ, తెలంగాణలకు బోర్డులో కర్ణాటక ఏం చేయాలో సహకరిస్తుందని , ఈ విషయంలో చర్చించి ఓ నిర్ణయానికి రావాలని సీఎం శివకుమార్ అడిగినట్లు తెలియ వచ్చింది.. ఈ విషయంలో ఏపీ , తెలంగాణ సీఎంలు ఏమి సమాధానం ఇచ్చారు? అన్నది తెలియాల్సి ఉంది.. ఇదే సమయంలో కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ తన ప్రసంగంలో డ్యాములో పూడికతీతకు కేంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని చెప్పడానికి టీబీ డ్యాం లో పూడికతీతకు సానుకూలంగా నిర్ణయం తీసుకొని ఉంటారని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పూడిక తీత విషయంలో సాంకేతికంగానే కేంద్రం సహకరిస్తుందని, పూడిక తీత బాధ్యత అంతా రాష్ట్రాలే చేపట్టాలని కేంద్ర మంత్రి చెప్పడాన్ని బట్టి చూస్తే ఏపీ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో వందల కోట్ల రూపాయల ఖర్చుతో టీబీ డ్యాంలో పుడిక తీతకు ఏపీ ప్రభుత్వం ముందుకు వస్తుందా అన్నది కూడా ప్రశ్నాత్మకంగా ఉంది.. అదేవిధంగా తుంగభద్ర జలాశయం నుంచి వృధాగా వెళుతున్న వరద నీటిని వినియోగించుకునేందుకు ఆంధ్ర కర్ణాటక ప్రభుత్వాలు కలిసి సమాంతర వరద కాలంలో ఏర్పాటు చేసుకోవాలని ఎప్పటినుంచో ఒక ప్రతిపాదన ఉంది. ఇది ఆచరణలో కష్ట సాధ్యమని అభిప్రాయం ఉన్నప్పటికీ సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో సమాంతర వరద కాలువ కూడా సాధ్యమే అని వాదించేవారు ఉన్నారు.. సీఎంల సమావేశంలో సమాంతరకాల విషయం చర్చకు వచ్చిందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

# ఎర్రచందనం డంప్ పై టాస్క్ ఫోర్స్ దాడి

- అనంతలో ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్
- రూ.2కోట్ల ఎర్రచందనం స్వాధీనం
- 109 రెడ్ శాండిల్, కారు సీజ్




ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు

**అనంతపురం క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త**

శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి డిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబ యలు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచం దనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శక త్వంలో, ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఎస్పీపీ. శ్రీనివాస్ ఆడిషినల్ జె. కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా రూపొందించారు. శేషాచల అడవుల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు, ఎర్ర చందనం కేసుల్లో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న రెడ్ శాండిల్ డంప్ పై టాస్క్ ఫోర్స్ అమాంతం దాడి చేసింది. అనంతపురం జిల్లాలో స్మగ్లింగ్ కు పాల్పడుతున్న ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. స్మగ్లర్ల నుండి రూ. 2 కోట్ల రూపాయల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే స్మగ్లింగ్ కు పాల్పడుతున్న స్మగ్లర్లు ఉపయోగిస్తున్న కారును సీజ్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 24న సాయంత్రం టాస్క్ ఫోర్స్ బృందం, అటవీ సిబ్బందికి రాబడిన విశ్వసనీయమైన సమాచారంతో ముగ్గురు నిందితులను అనంతపురం జిల్లా, నార్పల మండలం, బొందల వాడ గ్రామ పొలిమేరలో అదు పులోకి తీసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ ం ఎా ణా న ం అడ్డుకోవడంలో ప్రతేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్ (32) తండ్రి లేట్ నల్లని రామకృష్ణయ్య, ఇంటి నంబర్ 1311, రేగిడి కొత్తూర్ గ్రామం, పంచాయతి, పొడరాళ్ల పోస్ట్, బుక్కరాయ సముద్రం మండల, అనంతపురం జిల్లా, అతనితో పాటు నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్ర లను ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. వారి నుండి ఒక కారుతో సహా 109 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్ గా చేసి ఎక్కువ మొత్తంలో ఇతర రాష్ట్రాల్లో విక్రయించేందుకు పన్నాగం పన్నుతున్నారు. డిల్లీ, తమిళనాడు, కర్ణాటక కు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలుగా చేసి వాటిని అనంతపురం జిల్లా, నార్పల మండలం, అనంత పురం డివిజన్, రేంజ్, ఫారెస్ట్ సెక్షన్, దుర్గం ఫారెస్ట్ బీటు పరిధిలోని బొందలవాడ గ్రామ సమీపంలో ఎర్రచందనం డంప్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ గ్రామము నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్ళు మట్టి రోడ్డు మార్గంలో జయరామయ్యకు చెందిన పొలంలో ఉన్న ఒక రేకుల షెడ్ పక్కన డంప్ చేశారు. అక్కడ దాచిన 109 ఎర్ర చందనం దుంగలతో సహా ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అరెస్టు చేశారు. స్మగ్లర్లు వినియోగించే కార్ ను స్వాదినం చేసుకున్నారు. డిల్లీ, తమిళనాడు, కర్ణాటక లోని ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన మొత్తం 109 ఎర్రచందం దుంగలు వాహనముతో సహా విలువ సుమారు రూ.కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఈ స్మగ్లింగ్ లో ఇతర ప్రధాన సూత్ర ధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేస్తామన్నారు. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మున్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణస్మగ్లింగ్ చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతుందన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాన్ని టాస్క్ ఫోర్స్ హెడ్ యల్. సుబ్బ రాయుడు ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.



టాస్క్ ఫోర్స్ స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

# తుంగభద్రకు ఆరు నెలల్లో కొత్త గేట్ల అమరిక ఓ చారిత్రాత్మక ఘట్టం

### - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 25 ప్రభాతవార్త**

తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త గేట్లను కేవలం ఆరు నెలల వ్యవధిలో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు వద్ద గురువారం మీడియాతో మాట్లా డుతూ మూడు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వ యం, సంకల్పంతో పాటు ఇంజనీర్ల సాంకేతిక నైపుణ్యంతో ఈ మహత్తర కార్యం సాధ్యమైం దన్నారు. గత ఏడాది ఆగస్టు 10వ తేదీన భారీ వరద ప్రవాహానికి తుంగభద్ర ప్రాజెక్టులో 19వ నంబర్ గేటు కొట్టుకుపోవడం రైతాంగంలో తీవ్ర ఆందోళన కలిగించిందని గుర్తుచేశారు. రాయలసీమతో పాటు కర్ణాటక ప్రాంతంలో సుమారు 12 లక్షల ఎకరాలు అప్పటికే సాగులో ఉన్నాయని తెలిపారు. గేటు కొట్టుకుపోవడంతో డ్యాంను ఖాళీ చేయడం తప్ప మరో మార్గం లేదని కొందరు సూచించాలన్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని నీటిపారుదల నిపుణుడు కన్నయ్య నాయుడిని ఆహ్వానించి పరిస్థితిని పరిశీలింపజేశారన్నారు. నీటి ప్రవాహం కొనసాగుతున్నప్పటికీ స్టాప్‌లాక్ ద్వారా నీటి ప్రవాహాన్ని నియంత్రించవచ్చని ఆయన చేసిన సూచన మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారన్నారు. స్టాప్‌లాక్ ఏర్పాటు ద్వారా పరిస్థి తిని అదుపులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ పాత గేట్లు పూర్తిగా దెబ్బతిన్నందున మొత్తం 33 గేట్లను మార్చివే యాలని సిఫార్సు చేసిందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా కింద రూ.51 కోట్ల నిధులను కేటాయించారన్నారు. అలాగే కర్ణాటక ప్రభుత్వం కూడా తన వాటా నిధులను విడుదల చేయడంతో తుంగభద్ర డ్యామ్ బోర్డు ఆధ్వర్యంలో టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభించారని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రికార్డు స్థాయిలో ఆరు నెలల్లోనే గేట్ల అమరిక పూర్తి చేయడం దేశ చరిత్రలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఓ రైతుబిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల ఇబ్బందులు బాగా తెలుసని, వెనుకబడిన ప్రాంతాల రైతులపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో సకాలంలో నిధులు కేటాయించి పనులు వేగంగా పూర్తి చేసేందుకు దార్శనిక నాయకుడిగా వ్యవహరించారన్నారు. అలాగే మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో నిర్ణయించిన గడువు కంటే ముందుగానే పనులు పూర్తయ్యాయని కొనియాడారు. గేట్ల ఏర్పాటుతో తుంగభద్ర నీటి సరఫరాకు శాశ్వత భద్రత కల్పించబడిందన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఒకే వేదికపైకి తీసుకువచ్చార ని గుర్తుచేశారు. నేడు అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ప్రజా ప్రయోజనానికి తోడ్పడటం ఆనందకరమైన విషయమన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు పునరుద్ధరణ మూడు రాష్ట్రాల మధ్య సమన్వయం, అభివృద్ధి దృక్పథానికి ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే కాలువ పేర్కొన్నారు.

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 26 జూన్ 2026 పేజీలు : 04

# లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్ - రైళ్లలో నిద్రపోయే ప్రయాణీకులే టార్గెట్



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

హిందూపురం టౌన్ జూన్ 25 ప్రభాతవార్తైలు ప్రయాణికులే లక్ష్యంగా చేతివాటం ప్రదర్శిస్తున్న ఒక కిలాడీ దొంగను హిందూపూర్ రైల్వే పోలీ సులు అరెస్ట్ చేశారు. ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో వారి ల్యాప్‌టాప్‌లు, ఐఫోన్లు, ఖరీదైన వాచీలను దొంగిలించి బెంగళూరులో విక్ర యిస్తున్న నిందితుడిని చాకచక్యంగా అదు పులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమా రు 6 లక్షల రూపాయల విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు. ఇలా ఉన్నాయి. రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్రాష్ట్ర దొంగను గవర్న మెంట్ రైల్వే పోలీ సులు, ఆర్పిఎఫ్ బలగాలు సంయుక్తంగా అరెస్ట్ చేశాయి. శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం, కొడిగెనహళ్ళి గ్రామానికి చెందిన నాసిర్ ఖాన్ అనే వ్యక్తి రైళ్లలో దొంగతనాలు చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. ఈ నెల ఒకటో తేదీన హంపి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న భార్గవ కృష్ణ అనే బీటెక్ విద్యార్థికి చెందిన ఆసస్ టఫ్ గేమింగ్ ల్యాప్‌టాప్ బ్యాగ్ చోరీకి గురైంది. దీనిపై హిందూపూర్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో ఈరోజు, గుంతకల్లు రైల్వే డీఎస్పీ గారి పర్యవేక్షణలో.. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎస్. హారూన్ బాషా, కదిరి జి.ఆర్.పి ఎస్.ఐ బాలకృష్ణ, హిందూపురం ఆర్.పి.ఎఫ్ ఎస్.ఐ సాయినాథ్ మరియు వారి సిబ్బంది హిందూపూర్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాం నెంబర్ 3 వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడు నాసిర్ ఖాన్‌ను గుర్తించి పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించగా, అతడు పారిపోయేందుకు యత్నిం చాడు. అయితే పోలీసులు అతడిని వెంటాడి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు సంచలన నిజాలు ఒప్పుకున్నాడు. ధర్మవరం హిందూపూర్ మధ్య నడిచే హంపి ఎక్స్‌ప్రెస్‌లో అర్ధరాత్రి వేళ స్లీపర్ క్లాస్ ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో వారి విలువైన వస్తువులను కాజేస్తున్నట్లు అంగీకరించాడు. అలా దొంగిలించిన వస్తువులను తన ఇంట్లో దాచి బెంగళూరులో అమ్మేందుకు వెళ్తుండగా పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు 6 లక్షల రూపాయలకు పైగా ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు. రికవరీ చేసిన వస్తువుల్లో 06 ఖరీదైన ల్యాప్‌టాప్‌లు, 05 స్మార్ట్‌ఫోన్లు, సొనాటా, టైటన్, ఫాసిల్ బ్రాండ్లకు చెందిన ఖరీదైన వాచీలు, ఇయర్ బడ్స్ ఉన్నాయి. ప్రస్తుతం నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం గుంతకల్లులోని స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.













ఎర్ర చందనం డంప్ పై టాస్క్ ఫోర్స్ దాడి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోండి

4>>







## అట్టహాసంగా జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సంఘం ప్రమాణ స్వీకారం

### - ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి టీజీ భరత్, జె.సి ప్రభాకర్‌రెడ్డి
### - పదవులు తీసుకున్న తరువాత సేవ చేయాలి



మాట్లాడుతున్న మంత్రి టిజి భరత్



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం



జె.సి ప్రభాకర్‌రెడ్డికి జ్ఞాపిక అందచేస్తున్న మంత్రి టిజి భరత్



మంత్రి టీజీ భరత్‌కు తాడిపత్రి పురాతన ఆలయాల మెమొంటో అందచేస్తున్న జె.సి

తాడిపత్రిఅర్బన్, జూన్ 25 ప్రభాతవార్త

ఆర్యవైశ్య సంఘం అనంతపురం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం అట్టహాసంగా జరిగిoది. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డితో పాటు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా తాడిపత్రికి చెందిన తలుపుల సురేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా జయవరం అశ్వత్థ రంగయ్యశ్రేష్టి, కోశాధికారిగా రేపాకుల వెంకటసుబ్బయ్యశ్రేష్టిలతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ అందరిని కలుపుకొని పోవాలని హాజరైన వక్తలు సూచించారు. ఆర్యవైశ్య జిల్లా సంఘంతో పాటు అనుబంధ సంఘాల ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళా మండలిగా ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన తలుపుల సురేంద్రనాథ్ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలుగా తాడిపత్రి ఆర్యవైశ్య సంఘం జిల్లాలో అన్ని కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నప్పటికి తాడిపత్రికి జిల్లా కమిటీ అధ్యక్షులుగా అవకాశం రాలేదన్నారు. తనకు జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వడానికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలు టీజీ వెంకటేష్ ఆయన కుమారుడు మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి పేరును మారుమోగేలా ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. తన పదవీకాలంలో జిల్లాలో ఆర్యవైశ్యులకు నూతన కార్యాలయాన్ని నిర్మిస్తానన్నారు. జిల్లాలో ఉన్న ఆర్యవైశ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానన్నారు. ఆర్యవైశ్య భవనానికి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి తన వంతు సహాయంగా విరాళాన్ని ప్రకటించారన్నారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభు త్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎక్కువ శాతం పదవులు ఆర్యవైశ్యులకే దక్కాయన్నారు. తనకు కీలకమైన భారీ పరిశ్రమల శాఖను కేటాయించిందన్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతంలో ఆర్యవైశ్యులను నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఎక్కువ మందిని నియమించడం జరిగిందన్నారు. పదవులు తీసుకున్నంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారని సేవ చేస్తేనే అందరి మన్ననలు పొందుతారన్నారు. మంచి కార్యక్రమాలు చేపడితే సంఘంలో గుర్తింపుతో పాటు సముచిత స్థానం దక్కుతుందన్నారు వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఈజీ అప్ డూయింగ్ బిజినెస్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వ్యాపార సంస్థలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి 21 రోజుల్లోపు అన్ని అనుమతులు వచ్చే విధంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. ఆర్యవైశ్యులు ఎక్కువగా వ్యాపారంలో ఉంటారని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల ఆర్యవైశ్య కమిటీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటే సమాజం ముందుకెళుతుందన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారకంగా ప్రకటించిందన్నారు. తిరుపతిలో ఉన్న సీతమ్మ ధార స్థల వివాదాన్ని ప్రభుత్వం పరిష్కరించి ఆర్యవైశ్యులకు అప్పగించిందన్నారు. రాజకీయాలకతీతంగా ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

**తాడిపత్రి ప్రజలకు క్రమశిక్షణ ఎక్కువ - జె.సి ప్రభాకర్ రెడ్డి**

తాడిపత్రి ప్రజలకు క్రమశిక్షణ ఎక్కువ అని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు అంటే తనకు విపరీతమైన అభిమానమని తమకు 40 సంవత్సరాల నుంచి వారి మద్దతు ఎక్కువగా లభిస్తోందన్నారు. నాయకత్వం తీసుకోవడం తప్పుకాదని, మంచి నిర్ణయాలు తీసుకొని మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న వారు తాము ఏమి చేయాలనుకుంటున్నారో అది చేసి చూపించాలన్నారు. మంచి కార్యక్రమాలు చేస్తే సమాజం బ్రహ్మరథం పడుతుందన్నారు. తాడిపత్రి అంటే ఏమిటో చేసి చూపించాలని జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సురేంద్రనాథ్‌కు సూచించారు. మనము ప్రజలకు ఉపయోగపడే పని చేసుకుంటూ పోతే ప్రజలు వెనకనే వస్తారన్నారు. మంత్రి టీజీ భరత్‌కు జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మెమొంటో అందచేసి సన్మానించగా, జె.సి ప్రభాకర్‌రెడ్డిని మంత్రి టీజీ భరత్, ఆర్యవైశ్య నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యకులు చిన్ని సత్యనారాయణశ్రేష్టి, రాష్ట్ర మహిళా అధ్యకురాలు రజని, కోశాధికారి సిద్ధ వెంకటసూర్యప్రకాష్‌రావుశ్రేష్టి, వాసవి సత్ర సముదాయాల గౌరవాధ్యక్షులు సిద్ధ నాగేశ్వర రావు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు శబరి వరప్రసాద్, అదనపు కార్యదర్శి కలవుల రాంకుమార్‌గుప్తా, ఎంఎల్‌సి పోతుల సునీత, రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అన్నం సాయి సునీత, ట్రెజరర్ గుండా నాగ సుప్రజా, కార్యదర్శి బలభద్ర, మనోజ్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు టంగుటూరు నాగభూషణశ్రేష్టి, గుం తకల్లు అధ్యక్షులు గోప జగదీష్‌గుప్తా, గుత్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీకాంత్‌గుప్తా, జిల్లా గౌరవా ధ్యక్షులు సిరుగుప్ప వెంకటేశ్వర్లుశ్రేష్టి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అదనపు కార్యదర్శిలు కుప్పం రత్నమయ్య, వంకదారి చిన్న మద్దిలేటి, బచ్చు ఆనంద్‌గుప్తా, ఉపాధ్యక్షులు బైసాని వెంకటశేషఫణి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, నాయకులు జయవరం రామచంద్రయ్య, కుల్లూరు సుబ్రహ్మణ్యం, రామసుబ్రహ్మణ్యం, చిన్ని రాంబాబు, సుధాకర్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు... అమిలినేని

### కృష్ణా జలాల కోసం కళ్యాణదుర్గం ప్రజల ఆశలు
### బీటీపీ-కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు పూర్తి కోసం ఎదురుచూపులు



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్నో దశాబ్దాలుగా కరవుతో పోరాడుతున్న ప్రాంతంగా గుర్తింపు పొందింది. వర్షాధార వ్యవసాయ ంపైనే ఆధారపడిన రైతాంగం తరచూ పంటల నష్టాలను ఎదుర్కొంటూ జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో శాశ్వత సాగునీటి పరిష్కారం కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఈ ఆశలకు రూపకల్పనగా 2018లో అప్పటి ప్రభుత్వం సుమారు రూ.968 కోట్ల వ్యయంతో బీటీపీ-కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టును ఆమోదించింది. ఈ ప్రాజెక్టు ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించి వేలాది ఎకరాలకు జీవం పోయాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే రాజకీయ, పరిపాలనా పరిస్థితుల కారణంగా ప్రాజెక్టు పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేకపోయాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన అమిలినేని సురేంద్రబాబు ఈ ప్రాజెక్టును తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ప్రకటించారు. ఎన్నికల సమయంలోనే చెరువులకు సాగునీరు అందించి కరవును తగ్గించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికార బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తదితరుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి నిధుల సమీకరణకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు అమలులో భూసేకరణ, సాంకేతిక అనుమతులు, నిధుల విడుదల వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రక్రియలు వేగవంతమైతే పనులు మరింత త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని ఇంజినీరింగ్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం కాలువ నిర్మాణానికి సంబంధించిన పలు పనులు కొనసాగుతుండగా, ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం లభిస్తే ప్రాజెక్టు పురోగతి మరింత వేగం అందుకునే అవకాశముంది. కళ్యాణ దుర్గం ప్రజల ఆకాంక్ష ఒక్కటే. కృష్ణా జలాలు తమ చెరువులను చేరుకోవాలని, వ్యవసాయ భూములు పచ్చగా మారాలని, వలస వెళ్లిన రైతు కుటుంబాలు తిరిగి స్వగ్రామాలకు చేరు కోవాలని వారు కోరుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేవలం సాగునీరు మాత్రమే కాదు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరవు ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో బీటీపీ-కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు వేగంగా మంజూరు చేసి పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు, రైతు కూలీలు, ప్రజాప్రతి నిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కరవు నేలపై కృష్ణా జలాలు పరవళ్లు తొక్కే రోజు కోసం కళ్యాణదుర్గం ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతి నిధులు, అధికా రులు సమన్వ యంతో ముం దుకు సాగితే ఈ ప్రాంత చరిత్రలో బీటీపీ-కు ందుర్పి బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు ఒక మైలు రాయిగా నిలిచే అవకాశం ఉం దని స్థానికులు విశ్వ సిస్తున్నారు.


















# బోరంపల్లి పాలిటెక్నిక్‌లో పాలిసెట్2026 కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

- విద్యార్థుల సర్టిఫికెట్ల ఆన్‌లైన్ పరిశీలన



పాలిసెట్2026 కౌన్సిలింగ్ సందర్భంగా విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ తిప్పేస్వామి, కళాశాల సిబ్బంది.

**కళ్యాణదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ పాలిసెట్2026 కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. తిప్పేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది నుంచి సర్టిఫికెట్ల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తు న్నట్లు వెల్లడించారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, వాటి పరిశీలన మరియు ధ్రువీకరణ కూడా ఆన్‌లైన్ ద్వారానే పూర్తవుతుందని చెప్పారు. దీంతో విద్యార్థులు నేరుగా హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. మొదటి దశ కౌన్సిలింగ్‌లో భాగంగా జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చ న్నారు. జూన్ 25 నుంచి జూలై 1 వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ వెరిఫికేషన్‌లో ఏవైనా తప్పులు, మొబైల్ నంబర్ మార్పులు లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఎదురైతే విద్యార్థులు తమ ర్యాంకులకు అనుగుణంగా కేటాయించిన తేదీల్లో సంబంధిత హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించవచ్చన్నారు. హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లే వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను వెంట తీసుకెళ్లాలని సూచించారు. సర్టిఫికెట్ పరిశీలన పూర్తయిన విద్యార్థులు జూన్ 29 నుంచి జూలై 3 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అవసరమైతే జూలై 4న ఒక రోజు పాటు ఆప్షన్ల సవరణకు అవకాశం ఉంటుందన్నారు. జూలై 6న సీట్ల కేటాయింపు జరగనుండగా, సీట్లు పొందిన విద్యార్థులు జూలై 7 నుంచి 10వ తేదీలోపు సంబంధిత కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. కౌన్సిలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మరియు సహాయం కోసం విద్యార్థులు 9505504207, 9346402280 నంబర్లను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తిప్పేస్వామి తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల కణేకల్‌లో అవగాహన కార్యక్రమం

**కణేకల్, జూన్ 25 ప్రభాతవార్త:**





యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ. ఆంజనేయులు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కణేకల్‌లో గురువారం "మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఇ. ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ అధికారులు సహకారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం, కుటుంబాలు మరియు సమాజంపై పడే దుష్పరిణామాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి అక్రమ రవాణాను అరికట్టడంలో విద్యార్థులు చైతన్యవంతులుగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఈగల్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.కె. రవినాయక్, ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్లు ఎస్. అన్వర్ బాషా, సి. నాగప్రసాద్, అధ్యాపకులు వై. రామాంజనేయులు, వి. ధనుంజయ, పణి భూషణ్ రాజు, బి. వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.

# 100 లక్ష్యంగా పోలియో జరిగేలా చర్యలు తీసుకోండి -వైద్యధికారి రాజేష్ కుమార్

**బ్రహ్మసముద్రం జూన్ 25 ప్రభాతవార్త**



పల్స్ పోలియో కార్యక్రమం దృశ్యం

మండలంలో 28వ తేదీన ఆదివారం నుండి పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలియజేశారు. మండలంలో ఉన్న వైద్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలతో స్థానిక స్త్రీ శక్తి భవనంలో పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందించాలని తెలిపారు. మొదటి రోజే బూత్ లో 100 లక్ష్యం చేరుకోవాలని తెలిపారు. ఉదయం ఏడు గంటలకి పోలియో బూత్ లో స్థానిక నాయకుల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మొదలుపెట్టాలని తెలియజేశారు. మొదటిరోజు పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉన్నవారికి రెండవరోజు ఇంటిదగ్గర వేయాలని తెలిపారు. మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 6003 మంది ఉన్నారని మొదటి రోజే ఆదివారం పోలియో బూత్ లో 100 లక్ష్యం సాధించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం ముగిశాక నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో ఆదివారం అనినినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై మండల అధికారులతో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, పి హెచ్ ఎన్ ఆదిబయమ్మ, హెల్త్ సూపర్వైజర్ రామలక్ష్మి, అంగన్వాడీ సూపర్ వైజర్ అంజినమ్మ, హెల్త్ అసిస్టెంట్ లు జాన్సన్, ప్రతాప్ రెడ్డి, మురళి, నారాయణ,ఆనంద్, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పశుపతినాథుని దేవాలయంపై పోలీసుల నిర్లక్ష్యం తగదు

**రాయదుర్గం జూన్ 25 ప్రభాతవార్త**

రాయదుర్గం మండలం చలం గొల్లలదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రసిద్ధి చెందిన,పశుపతి నాథ ఆలయం విషయంలో మండల పోలీస్ అధికారుల నిర్లక్ష్యం తగదని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లె రాజేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు దేశంలోనే అరుదైన ఆలయం రాయదుర్గం ప్రాంతంలో ఉండడం చాలా గొప్ప విషయమని అయితే ఈ ఆలయం పదేపదే గుప్తనిధుల వేటగాళ్ల చేతిలో ధ్వంసం కాబడుతుండడం అత్యంత బాధాకరమన్నారు. ఈ దేవస్థానంపై గుప్తనిధుల వేటగాళ్లు పదేపదే తవ్వకాలతో శిథిలం చేస్తున్న కూడా అటు ప్రభుత్వం గానీ ఇటు పోలీసులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంత ప్రజలు కూడా ఆలయంలో పదేపదే గుప్త నిధులు తవ్వకాలతో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు ఇకనుండి అయినా ఇలాంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దీపికా నాయకత్వంలో పనిచేయాలని జగన్ చెప్పలేదు

ఫేక్ ప్రచారాన్ని ఖండించిన కె.వి.ఆర్.

**హిందూపురం జూన్ 25 ప్రభాతవార్త**



కొండూరు వేణుగోపాల రెడ్డి

హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చిన ప్రస్తుత ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి నాయకత్వం కింద పనిచేయా లని వైసీపీ అధినేత తనకు వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని ఆ పార్టీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవిలో వైసీపీ నుంచి మద్దన జయప్ప లేదా నీలూరు వెంకటరాముడు లాంటి మంచి వ్యక్తులను కూర్చోబెట్టాలని తన అభిప్రాయమని స్పష్టం చేశారు. తాను మున్సిపల్ చైర్మన్ పదవి ఆశిస్తున్నానని ఇన్చార్జ్ వర్గీయులు తప్పుడు ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. పార్టీ అధినేత జగన్ ను రెండు రోజుల క్రితం కలిసేందుకు తనంతట తానుగా వెళ్లలేదని పార్టీ పెద్దలు పిలిస్తేనే వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైసిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, తనపై సస్పెన్షన్ ఎత్తివేసి సముచిత స్థానం కల్పించి పనిచేయమని ఆదేశిస్తే అర్ధరాత్రి అయినా కూడా క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా ముందుకు వస్తానన్నారు. ముఖ్యంగా హిందూపురంలో పార్టీని గబ్బు పట్టించిన దీపికా వేణురెడ్డి కాకుండా సమర్థులైన వారికి ఇంచార్జ్ పదవి ఇస్తే కలిసి పనిచేయడానికి సిద్ధమేనని ఏ పదవి ఆశించకుండా నిస్వార్థంగా పార్టీకి సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.

# మానవత్వం చాటుకున్న విద్యుత్ ఉద్యోగులు

తోటి ఉద్యోగికి రూ 75,000 ఆర్థిక సాయం

**హిందూపురం, జూన్ 25 ప్రభాతవార్త**



శ్రీనాథ్ కుటుంబ సభ్యులకు విరాళం అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

అనారోగ్యంతో బాధపడుతూ కష్టాల్లో ఉన్న తోటి ఉద్యోగిని ఆదుకుని హిందూపురం డివిజన్ విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. హిందూపురం విద్యుత్ డివిజన్ పరిధిలోని డివన్ సెక్షన్‌లో శ్రీనాథ్ అనే యువకుడు జూనియర్ లైన్మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే, గత రెండు నెలల క్రితం శ్రీనాథ్ హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. గత రెండు మాసాలుగా ఆసుపత్రి ఖర్చులు భరిస్తూ, శ్రీనాథ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయం హిందూపురం డివిజన్ విద్యుత్ ఉద్యోగుల దృష్టికి వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తోటి ఉద్యోగిని, అతడి కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని విద్యుత్ సిబ్బంది సంకల్పించారు. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ అధికారులు, లైన్‌మెన్లు, తోటి సిబ్బంది అంతా కలిసి తమ వంతుగా విరాళాలు సేకరించారు. ఇలా సేకరించిన డెబ్బై ఐదు వేల రూపాయల నగదును శ్రీనాథ్ చికిత్స ఖర్చుల నిమిత్తం, ఆసరాగా నిలిచేందుకు గురువారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు మాట్లాడుతూ శ్రీనాథ్ త్వరగా కోలుకుని, మళ్లీ తమతో కలిసి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, శ్రీనాథ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మత్తుతో కుటుంబాలు నాశనం




మాట్లాడుతున్న ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్

**రాయదుర్గం జూన్ 25 ప్రభాతవార్త**

మత్తు పదార్థాలు అలవాటు పడిన యువత తో పాటి తన కుటుంబాలు కూడా నాశనం అవుతాయని ఎక్సైజ్ సీఐ మహేష్ పేర్కొన్నారు గురువారం స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సహదేవుడు మాట్లాడుతూ, మత్తు పదార్థాల అలవాటుకు లోనైనప్పుడు యువత నాకు, నా కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది వస్తుంది? నా కుటుంబం రోడ్డున పడుతుందా? అని ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజానికి బాగా తెలిసిన కుటుంబాల్లోని వారు కూడా డ్రగ్స్ కేసుల్లో పడి మంచి భవిష్యత్తుని కూడా నాశనము చేసుకున్న సందర్భాలు మనం గమనిస్తున్నామనీ , కనుక మీరు సమ వయస్కుల ఒత్తిడి ద్వారా మీరు పొరపాటున డ్రగ్స్ కు అలవాటు పడితే మీ జీవితాన్ని కోల్పోయినట్లే అవుతుంది. మీరంతా మైనారిటీ తీరిన వారే కనుక ఏవైనా తప్పులు చేసి చట్టం తెలియదంటే ప్రయోజనం ఉండదనీ, తగు జాగ్రత్త పరులై ,మంచి భవిష్యత్తు కై చదువుల పైన దృష్టి సారించి దురాలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్య అతిథి రాయదుర్గం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ గారు మాట్లాడుతూ అందరితో సెల్ ఫోన్లు ఉంటాయని సోషల్ మీడియా ఫాలో అవుతూ ఉంటారని డ్రగ్స్ కు సంబంధించిన విషయాలు మీకు తెలుస్తూ ఉంటాయని మనదేశంలో కూడా డ్రగ్స్ మాఫియా కొంతమంది మానసిక ఒత్తిడిని ఆసరాగా చేసుకుని కృత్రిమ పద్ధతుల్లో డ్రగ్స్ ని తయారు చేసి వారికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అలాగే కొన్ని ఉగ్రవాద సంస్థలు కూడా భారతదేశానికి వ్యతిరేకంగా అదేపనిగా ప్రజలని డ్రగ్స్ కు ఆడిట్ చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నారు. విద్యార్థులు ఎవరైనా పొరపాటున డ్రగ్స్ కి అలవాటు పడితే జీవితాన్ని ,కుటుంబాన్ని, భవిష్యత్తుని పోగొట్టుకున్నట్టే. భారతదేశంలో దాదాపు ఒకటిన్నర కోటి మంది డ్రగ్స్ అడిట్స్ ఉన్నారని, ప్రతి సంవత్సరము ఒకటిన్నర లక్ష మంది దాకా ప్రాణాలు వీటి కారణంగా పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె. లక్ష్మీనారాయణ, జి సి.వీ. ప్రసాద్, ఎం. లక్ష్మీనారాయణ, నాగరాజా రెడ్డి, ప్రశాంత్, వినోద్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ. సి.దొడ్డ నాగప్ప, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పురుషోత్తం, కవీంద్ర, లాలు భాష, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , ఎన్సిసి క్యాడేట్లు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె జనం మధ్య...నరసింహుని నయా విగ్రహ ప్రతిష్ఠ

-కన్నుల పండుగలా...నరసింహుని విగ్రహ పునః ప్రతిష్ఠ వేడుకలు

-కర్ణాటక పీఠాధిపతి....సచ్చిదానందసరస్వతి చేతుల మీదుగా పూజలు

-4వ రోజు పునః ప్రతిష్ఠతో వేడుకలు ముగింపు

-భక్తిశ్రద్ధల మధ్య పండుగ వాతావరణంలో నార్సింపల్లి

-వేలాదిమందికి అన్నదానం, భక్తి భావం ఉట్టిపడేలా డ్రామా కార్యక్రమాలు





సుందరంగా ముస్తాబైన మూలవిరాట్ ,ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 25 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామంలో అతి పవిత్రమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 22 నుంచి 25 వరకు ఆలయ పూజల్లో భాగంగా అఖండ దీపారాధన, గంగపూజ, గణపతి పూజ, రక్షాబంధన, నవగ్రహ హోమాలు, విమాన గోపుర పూజ కలశ స్థాపన, పూర్ణకుంభ స్వాగతం, ముగింపు రోజు గురువారం బ్రహ్మ లగ్నంలో విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం మధ్య వేద పండితులు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు గ్రామంలో మామిడి తోరణాలు అరటి దిమ్మెలతో అలంకరించడంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ముగింపు రోజు రాత్రి గ్రామ ప్రజల మధ్య భక్తి భావం ఉట్టిపడేలా డ్రామా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో గ్రామానికి చెందిన పెయ్యాల రామలింగారెడ్డి, పెయ్యాల శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితోపాటు గ్రామ పెద్దలు సమీప ప్రాంత గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్‌బి ఆవిర్భావ దినోత్సవం

- పతాకావిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరరెడ్డి



వేడుకల్లో పాల్గొన్న ఏఐఎస్‌బి విద్యార్థి సంఘం నాయకులు

**లేపాక్షి, జూన్ 25 ప్రభాతవార్త**

లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బి) 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై ఏఐఎస్‌బి నిరంతరం పోరాడుతుం దన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్ఫూర్తితో నిరంతరం విద్యా సమస్యలపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేతాజీ ఆశయాలను ఆయన కొనియాడారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ఈ సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి విద్యార్థి సంఘం నాయకులు పవన్, నితిన్, హరీష్, వెంకటేష్, సాయి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాపురంలో లాలు స్వామి వేడుకలు

**కనేకల్లు జూన్ 25 ప్రభాతవార్త**



పూజలు అందుకుంటున్న పీర్ల దేవుళ్ళు

కణేకల్ మండల పరిధిలోని ఎన్. హనుమాపురం గ్రామంలో వెలసిన లాలు స్వామి పీర్ల మొహరం వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. మొహరం ఉత్సవాల ఎనిమిదో రోజున స్వామివారికి పానకాల సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కణేకల్ మండలంతో పాటు పొరుగు కర్ణాటక రాష్ట్రం, అనంతపురం జిల్లా తదితర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివస్తున్నారని పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు . మొహరం వేడుకల తొమ్మిదో రోజున నిర్వహించే స్వామివారి అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమానికి కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా భక్తులు సహకరించాలని కమిటీ సభ్యులు మరియు పోలీసులు విజ్ఞప్తి చేశారు.



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

# మహిళల పిల్లలు నో సూసైడ్ అంశంపై అవగాహన కార్యక్రమం

**బెళుగుప్ప జూన్ 25ప్రభాత వార్త**





అనంతపురం జిల్లా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న నో సూసైడ్ కార్యక్రమంలో భాగంగా జూన్ నెల కార్యాచరణ ప్రకారం సో మహిళాభివృద్ధి శిశుసంక్షేమ సాధికారత అధికారి శ్రీమతి శశికళ మేడం గారి ఆదేశాల మేరకు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ బి ఎన్ డాక్టర్ శ్రీదేవి మేడమ్ గారి అధ్యర్యంలో బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు మహిళలు పిల్లలు నోసూసైడ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులు మాట్లాడుతూ జీవితం అమూల్యం సమస్యలకు పరిష్కారం ఆత్మహత్య కాదు ఆత్మహత్య అనేది ఒక వ్యక్తి ప్రాణాలను తీసుకోవడమే ఇదే ప్రతి కుటుంబంలో వ్యక్తిగతంగా సామాజిక సమస్యగా సరైన సమయంలో సాయం అందితే ఆత్మహత్యను నివారించవచ్చు మానసిక ఒత్తిడి కుటుంబ కలహాలు ఆర్థిక సమస్యలు విద్యా ఒత్తిడి ఉద్యోగ సమస్యలు వ్యసనాలు ఒంటరితనము నిరాశ నిశ్చయత వలన ఆత్మహత్య చేసుకుంటూ ఉన్నారు అంగని వాడి సిబ్బంది పాత్ర ప్రమాదంలో ఉన్న వ్యక్తులు గుర్తించడం కుటుంబాలతో మాట్లాడడం అవసరమైన సేవలను అనుసంధానం చేయడం వారి సమస్యలను పరిష్కారం కు నైపుణ్యాలు ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ధైర్యాన్ని కల్పించడంలోనూ వారిని ప్రోత్సహించాలి నిర్వహిస్తున్నాం జూన్ 15 నుండి జూలై 15 వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈకార్యక్రమంలో ఎస్సై శివ తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున లక్ష్మీబాయి అంగన్వాడిసూ్పర్వైజర్ రమాదేవి అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# పెద్దముష్టూరు గ్రామంలో పర్యటించిన జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

-నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయం, వివిధ పనుల పరిశీలన

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త**



పెద్దముష్టూరు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) విజయలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో 40 లక్షల రూపాయల ఆర్‌జీఎస్‌ఏ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పీఎం ఏజీవై పథకం కింద రెండవ విడతలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీలను పరిశీలించారు. జెడ్పీ సీఈవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుజాత, పంచాయతీ కార్యదర్శులు అషేర్‌బాబు, రమణకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, కాంట్రాక్టర్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పీఎంఏజీవై కింద నూతనంగా వేసిన సీసీ రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

# 'సర్' ఇంటింటి సర్వేలో నిబంధనలు ఉపసంహరించాలి

-విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

2002 ఓటరు జాబితా సవరణ ఆధారంగా జరుగుతున్న సర్-2026 ఇంటింటి సర్వేలో పెట్టిన పలు నిబంధనలను కేంద్ర ఎన్నికల సంఘం ఉపసంహరించుకోవాలని దీని కారణంగా ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉపాధ్యక్షులు బ్యాళ్ల శివప్రసాద్, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు అబ్బాస్ రహిమాన్, పార్టీ పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, నాయకులు షోయబ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో గురువారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నత ప్రాథమిక హక్కు ఓటు హక్కు పరిరక్షించబడాలన్నారు. సర్ సర్వే సమగ్రంగా, ప్రక్షాళన దిశగా ప్రశాంతంగా జరుగాలని అంతేగాని జనంలో భయాందోళనలు సృష్టించరాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మోదీ ప్రభుత్వంతో కుమ్మక్కై కిరాతకమైన ప్రక్రియను చేపట్టగా సుప్రీం కోర్టు ఆమోదముద్ర వేసిందన్నారు. ఎన్నికల కమీషన్ రాజ్యాంగ బద్ధంగా సక్రమించిన అధికారాలను దుర్వినియోగం చేసి ఓటర్ల జాబితాను పాలకవర్గానికి అనుకూలమైన రీతిలో సిద్ధం చేయడానికి నడుం బిగించిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ లాంటి ప్రక్రియ మునుపెన్నడూ జరుగలేదని ఈ ప్రక్రియకు చట్టరిత్యా ఆధారం లేదని, రాజ్యాంగ విరుద్ధమని సర్ సర్వే లోపభూయిష్టంగా ఉందన్నారు. సర్ ప్రక్రియపట్ల ఇప్పుడు అన్ని పార్టీలు, సామాన్య ప్రజల్లోనూ గంధరగోలం నెలకొందని ప్రతిపక్ష పార్టీలు ఈ విధానంపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ఒక సర్వే ప్రకారం జనాభాలో 11శాతం మంది అంటే సుమారు 15 కోట్ల మంది 2020-21 నాటికి ఉపాధి సంబంధిత కారణాలవల్ల తమ పుట్టిన రాష్ట్రాలను వదిలి వెళ్లారన్నారు. సర్ కారణంగా వలస కార్మికులు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, నిరక్షరాస్యులైన పౌరులు, వివాహం తర్వాత చిరునామా మారే మహిళలు, సంచార జాతుల ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన అత్యున్నత ప్రాథమిక హక్కు ఓటు హక్కును నిలబెట్టుకోవడం కోసం రెండు దశాబ్దాల క్రితం నాటి కాగితాల కోసం పౌరులను వీధులపాలు చేయడం ఏకపక్ష అప్రజాస్వామిక నిర్ణయమన్నారు. ఓటరు జాబితాను ఒక నిర్ధిష్ట రాజకీయ అజెండా కోసం, ప్రతిపక్షాల ఓట్లను గల్లంతు చేయడానికి వాడుకుంటున్నారా అన్న అనుమానం సామాన్య ప్రజల్లో కలుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో మరొకమారు సమావేశం ఏర్పాటు చేసి పారదర్శకంగా సరళమైన, అందరికీ ఆమోద యోగ్యమైన విధానాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

**డి.హిరేహాళ్ జూన్ 25 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేఘన

ఎదురెదురుగ రెండు ద్విచక్ర వాహనాలు గుద్దుకున్న రోడ్డు ప్రమాదంలో యువతి గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. గురువారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని రాయదుర్గం నుండి బళ్ళారి కి వెళ్లే ప్రధాన రహదారి పై పెన్నమ్మనహళ్లి గేటు వద్ద ద్విచక్ర వాహనాల ఢీకొన్న సంఘటనలో యువతి మేఘన కు కాలు విరిగి గాయపడినట్లు హడగలి గ్రామ ప్రజలు తెలిపారు. ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మొలకాల్మురు తాలూకా బొమ్మదేవరహళ్లి గ్రామానికి చెందిన బాధితరాలు కుటుంబ సభ్యుల తో కలిసి మండల పరిధిలోని పాతహడగలి గ్రామంలో మొహరం వేడుకలు అనంతరం స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఆమె కుడి కాలు విరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితరాలతో పాటు ఉన్న చిన్నారి సహన స్వల్ప గాయాల పాలైనట్లు వారు తెలిపారు. గాయపడిన వారిని స్థానికులు చికిత్స కోసం వెంటనే బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మండల పరిధిలోని గొడిసెలపల్లి గ్రామానికి చెందిన కార్తిక్ మండల పరిధిలోని జాజరకల్లుకు వెళుతుండగ ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బాధితురాలి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనినట్లు ప్రత్యక్ష స్థానికుల ద్వారా తెలిసింది. మరిన్ని వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

# మాకు పది టీఎంసీల నీళ్లు రావాలి

- రాష్ట్రాల మధ్య నీటి సమస్యను కేంద్రమంత్రి సిఆర్ పాటిల్ పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను
- ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 25, (ప్రభాతవార్త బ్యూరో)**

తుంగభద్ర జలాల్లో మాకు ఇంకా పది టీఎంసీల నీళ్లు రావాల్సి ఉందని, రాష్ట్రాల మధ్య ఉన్న జలాల సమస్యను కేంద్రమంత్రి సి ఆర్ పాటిల్ పరిష్కరిస్తారని ఆశిస్తున్నానని, ఇది చారిత్రాత్మకంగా నిలిచిపోయే రోజు అవుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.. కర్ణాటకలోని టీబీ డ్యాం వద్ద కొప్పల్ జిల్లా మునీరాబాద్ వద్ద టీబీ డ్యాం గేట్ల ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ ఏపీ , కర్ణాటక ముఖ్యమంత్రిలు, ఇతర రాష్ట్ర మంత్రులు, నీటి పాదాల అధికారులతో పాల్గొన్న బహిరంగలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు .ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది. ఇది 33 గేట్ల పునరుద్ధరణ కార్యక్రమం కాదు.. మూడు తరాల సమస్యను పరిష్కరించే కార్యక్రమం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. లక్షలాది మంది రైతుల సమస్యలను ఈ గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. సీఆర్ పాటిల్ కేంద్ర జలశక్తి మంత్రి మూడు రాష్ట్రాల సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారిస్తారని నమ్ముతున్నా .గద్వాల, అలంపూర్, పాలమూరు జిల్లా ప్రాంతంలో రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్డీఎస్) కు కేటాయించిన 17.9 టీఎంసీల నీళ్లలో కేవలం 5 నుంచి 6 టీఎంసీలే మా రైతాంగం వాడుకుంటోంది . దాదాపు 10 టీఎంసీల నీళ్లు మాకు రావడంలేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తుంగభద్రలో మట్టి పేరుకుపోవడం, నీటి కేటాయింపుల సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సమావేశంలో నిర్ణయించుకున్నాం . కచ్చితంగా ఈరోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. పంచాయితీ కావాలా సమస్య పరిష్కారం కావాలా అంటే నేను పరిష్కారమే కోరుకుంటా. రాజకీయాలకు అతీతంగా తుంగభద్ర నదీ ఒడ్డున జరిగిన చర్చలు గొప్ప నిర్ణయంగా మారబోతోంది అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు ఇది శాశ్వత పరిష్కారం చూపుతుందని నమ్ముతున్నా . మైసూరు రాజులే రైతుల కోసం యుద్ధాన్ని వీడి పరిష్కారం కోసం ముందుకొచ్చారు. రైతులకోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇందుకు తుంగభద్ర సమావేశంతో మొదటి అడుగు పడిందని భావిస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.. ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటకలో నళిని ప్రాజెక్టు విషయం, టీబీ డ్యాంలో పూడికతీత తదితర సమస్యలు చర్చించామని వెల్లడించారు. టీబీ డ్యాంలో పూడిక పేరుకుపోవడం వల్ల 33 టీఎంసీల నీటిని వినియోగించుకోలేకపోతున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తుంగభద్ర డామ్ నూతన గేట్లను ఆంధ్ర ,కర్ణాటక రాష్ట్రాల సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ , తదితరు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఓటర్ల జాబితా ఖచ్చితత్వంతో కూడిన, పారదర్శకమైన రీతిలో రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమా న్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 15 నుండి బిఎల్వోలు ఇంటింటికి సందర్శిస్తున్నారని, ప్రజలు అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటినీ సందర్శించి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం ను ఇస్తున్నారని, బిఎల్వోలు ఇచ్చిన ఫారంలను నింపి తిరిగి బిఎల్ఓ లకు ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు.

# ఎపి-కర్ణాటక-తెంగాణల సీఎంల సమావేశం ఓ చారిత్రాత్మకం

- గంగా, కావేరి నదుల అనుసంధానంతో భారత్ అన్ స్టాపబుల్ - తుంగభద్ర గేట్ల పునరుద్ధరణతో రైతుల ప్రయోజనాలు కాపాడారు - కర్ణాటకలోని హొస్పేట బహిరంగ సభలో ఏపి సీఎం చంద్రబాబు - కేంద్ర జల శక్తి మంత్రి టిఆర్.పాటిల్, కర్ణాటక, తెలంగాణ సీఎంలతో కలిసి టిబి డ్యాం క్రస్‌గేట్లను ప్రారంభించిన ఏపి సీఎం



సమావేశంలో మాట్లాడుతున్న ఏపి సీఎం చంద్రబాబునాయుడు

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో**

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర జల శక్తి మంత్రి టిఆర్. పాటిల్ నేతృత్వంలో ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. గురువారం గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపి సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం డికె.శివకుమార్, కేంద్ర మంత్రి టిఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాంలో 19 నెంబర్ గేటును సీఎం చంద్రబాబు, 18వ గేట్‌ను కర్ణాటక సీఎం డికె.శివకుమార్, 17వ గేట్‌ను కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్, 20వ గేట్‌ను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్.పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశం అయ్యారు. 3 రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..



పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి, మూడు రాష్ట్రాల సీఎంలు

అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. కెన్ -బెత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారత దేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలు



సీఎం చంద్రబాబును సన్మానిస్తున్న కేంద్ర మంత్రి, పక్కన కర్ణాటక, తెలంగాణ సీఎంలు , కేంద్ర మంత్రి, మూడు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు కలిసిన దృశ్యం

కర్ణాటకలోని టిబి డ్యాం వద్ద కలవడం, రైతుల ప్రయోజనాలపై కలిసి చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంలోని మనమంతా ఒక్కటేనని రైతులప్రయోజనాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యాం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గురువారం తుంగభద్ర జలాశయం సమీపంలోని ఒప్పల్ జిల్లా మునిరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా టిబి డ్యాం ప్రాజెక్టుకు సంబంధించి 51 కోట్ల వ్యయంతో 33 కొత్త గేట్లను ఏపి, కర్నాటక రాష్ట్ర 2024లో 19వ గేటు కొట్టుకుపోయినప్పుడు స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామన్నారు. ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామన్నారు. ఈ ప్రక్రియలో ఏపి, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పని చేశాయని వెల్లడించారు. తుంగభద్ర నది చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ విజయనగర సామ్రాజ్యానికి, హంపికి, తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపి విరుపాక్షి ఆలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నది వెలిశాయని సీఎం చంద్రబాబు అన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవుతోందని, అదే తరహాలో గోదావరి నదుల అనుసంధానం జరిగితే ఏపి, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. 1983లో ప్రధానితోపాటు నలుగురు సీఎంలు కలిసి తమిళనాడుకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని, ఉమ్మడి ఏపి, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 సీటీఎంసీల అందించామని ఆయన గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో జలాశాయాలకు నీటి ప్రభావం తగ్గుతోందని, నీటి వనరులను పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపి మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సీఎంలు ఏమి చర్చించారబ్బా..?

- టీబీ డ్యాంలో పూడికతీతకు కీలకంగా నిర్ణయం ?
- సీఎంల సమావేశంలో నళినీ ప్రాజెక్టు కు అనుమతి ఇవ్వాలి కర్ణాటక సీఎం
- నళిని ప్రాజెక్టు పై ఏపీ, తెలంగాణ సీఎం లు ఎలా స్పందించారు?
- ఆసక్తిగా టీబీ డ్యాం వద్ద సీఎంల సమావేశం



**అనంతపురం, జూన్ 25, (ప్రభాత వార్త బ్యూరో)**

ఆంధ్ర కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం వద్ద కేంద్ర జనశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ సమక్షంలో ఏపీ,, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రిలు గురువారం కలుసుకోవడం, పలు విషయాలు చర్చించుకోవడం ఆసక్తికరంగా మారింది. దాదాపు రెండు గంటలసేపు అంటే మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు ముగ్గురు సీఎంలు కలిసి ఉండడం, ఎలక్ట్రిక్ వాహనంపై అందరూ కలిసి ప్రయాణం చేయడం, టీబీ డ్యాం పై తిరగడం , గెలిపాడు వద్ద ఏర్పాటు చేసిన గదిలో ప్రత్యేకంగా సమావేశం కావడం రాజకీయాల్లో చర్చి అంశమైంది. తుంగభద్ర జలాశయం సంబంధించి, తుంగభద్ర జనాల వివాదం సంబంధించి ఏదైనా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో భద్రా నదిపై నళిని ప్రాజెక్టును ఇలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక ప్రభుత్వం శరవేగంగా నిర్మిస్తున్న విషయం తెలిసింది. గురువారం జరిగిన సీఎంల సమావేశంలో తుంగభద్ర జలాలను అధికారికంగా వాడుకునే విధంగా నళిని ప్రాజెక్టుకు తుంగభద్ర బోర్డులో అనుమతి ఇవ్వాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అడిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక రైతు ప్రయోజనాల కోసం ఇందుకు అనుమతి ఇవ్వాలని, ఈ విషయంలో ఏపీ, తెలంగాణలకు బోర్డులో కర్ణాటక ఏం చేయాలో సహకరిస్తుందని , ఈ విషయంలో చర్చించి ఓ నిర్ణయానికి రావాలని సీఎం శివకుమార్ అడిగినట్లు తెలియ వచ్చింది.. ఈ విషయంలో ఏపీ , తెలంగాణ సీఎంలు ఏమి సమాధానం ఇచ్చారు? అన్నది తెలియాల్సి ఉంది.. ఇదే సమయంలో కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ తన ప్రసంగంలో డ్యాములో పూడికతీతకు కేంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని చెప్పడానికి టీబీ డ్యాం లో పూడికతీతకు సానుకూలంగా నిర్ణయం తీసుకొని ఉంటారని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పూడిక తీత విషయంలో సాంకేతికంగానే కేంద్రం సహకరిస్తుందని, పూడిక తీత బాధ్యత అంతా రాష్ట్రాలే చేపట్టాలని కేంద్ర మంత్రి చెప్పడాన్ని బట్టి చూస్తే ఏపీ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో వందల కోట్ల రూపాయల ఖర్చుతో టీబీ డ్యాంలో పుడిక తీతకు ఏపీ ప్రభుత్వం ముందుకు వస్తుందా అన్నది కూడా ప్రశ్నాత్మకంగా ఉంది.. అదేవిధంగా తుంగభద్ర జలాశయం నుంచి వృధాగా వెళుతున్న వరద నీటిని వినియోగించుకునేందుకు ఆంధ్ర కర్ణాటక ప్రభుత్వాలు కలిసి సమాంతర వరద కాలంలో ఏర్పాటు చేసుకోవాలని ఎప్పటినుంచో ఒక ప్రతిపాదన ఉంది. ఇది ఆచరణలో కష్ట సాధ్యమని అభిప్రాయం ఉన్నప్పటికీ సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో సమాంతర వరద కాలువ కూడా సాధ్యమే అని వాదించేవారు ఉన్నారు.. సీఎంల సమావేశంలో సమాంతరకాల విషయం చర్చకు వచ్చిందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

# ఎర్రచందనం డంప్ పై టాస్క్ ఫోర్స్ దాడి

- అనంతలో ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్
- రూ.2కోట్ల ఎర్రచందనం స్వాధీనం
- 109 రెడ్ శాండిల్, కారు సీజ్




ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు

**అనంతపురం క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త**

శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి డిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబయలు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఎస్పీపీ. శ్రీనివాస్ ఆడిషినల్ జె. కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా రూపొందించారు. శేషాచల అడవుల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు, ఎర్ర చందనం కేసుల్లో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న రెడ్ శాండిల్ డంప్ పై టాస్క్ ఫోర్స్ అమాంతం దాడి చేసింది. అనంతపురం జిల్లాలో స్మగ్లింగ్ కు పాల్పడుతున్న ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. స్మగ్లర్ల నుండి రూ. 2 కోట్ల రూపాయల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే స్మగ్లింగ్ కు పాల్పడుతున్న స్మగ్లర్లు ఉపయోగిస్తున్న కారును సీజ్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 24న సాయంత్రం టాస్క్ ఫోర్స్ బృందం, అటవీ సిబ్బందికి రాబడిన విశ్వసనీయమైన సమాచారంతో ముగ్గురు నిందితులను అనంతపురం జిల్లా, నార్పల మండలం, బొందల వాడ గ్రామ పొలిమేరలో అదుపులోకి తీసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ [illegible] అడ్డుకోవడంలో ప్రతేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్ (32) తండ్రి లేట్ నల్లని రామకృష్ణయ్య, ఇంటి నంబర్ 1311, రేగిడి కొత్తూర్ గ్రామం, పంచాయతి, పొడరాళ్ల పోస్ట్, బుక్కరాయ సముద్రం మండల, అనంతపురం జిల్లా, అతనితో పాటు నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్ర లను ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఒక కారుతో సహా 109 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్ గా చేసి ఎక్కువ మొత్తంలో ఇతర రాష్ట్రాల్లో విక్రయించేందుకు పన్నాగం పన్నుతున్నారు. డిల్లీ, తమిళనాడు, కర్ణాటక కు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలుగా చేసి వాటిని అనంతపురం జిల్లా, నార్పల మండలం, అనంత పురం డివిజన్, రేంజ్, ఫారెస్ట్ సెక్షన్, దుర్గం ఫారెస్ట్ బీటు పరిధిలోని బొందలవాడ గ్రామ సమీపంలో ఎర్రచందనం డంప్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ గ్రామము నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్ళు మట్టి రోడ్డు మార్గంలో జయరామయ్యకు చెందిన పొలంలో ఉన్న ఒక రేకుల షెడ్ పక్కన డంప్ చేశారు. అక్కడ దాచిన 109 ఎర్ర చందనం దుంగలతో సహా ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అరెస్టు చేశారు. స్మగ్లర్లు వినియోగించే కార్ ను స్వాదినం చేసుకున్నారు. డిల్లీ, తమిళనాడు, కర్ణాటక లోని ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన మొత్తం 109 ఎర్రచందం దుంగలు వాహనముతో సహా విలువ సుమారు రూ.కోట్లు



టాస్క్ ఫోర్స్ స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

ఉంటుందని అంచనా వేశారు. ఈ స్మగ్లింగ్ లో ఇతర ప్రధాన సూత్ర ధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేస్తామన్నారు. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణస్మగ్లింగ్ చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతుందన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాన్ని టాస్క్ ఫోర్స్ హెడ్ యల్. సుబ్బ రాయుడు ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

# తుంగభద్రకు ఆరు నెలల్లో కొత్త గేట్ల అమరిక ఓ చారిత్రాత్మక ఘట్టం

## - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 25 ప్రభాతవార్త**

తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త గేట్లను కేవలం ఆరు నెలల వ్యవధిలో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు వద్ద గురువారం మీడియాతో మాట్లా డుతూ మూడు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వ యం, సంకల్పంతో పాటు ఇంజనీర్ల సాంకేతిక నైపుణ్యంతో ఈ మహత్తర కార్యం సాధ్యమైం దన్నారు. గత ఏడాది ఆగస్టు 10వ తేదీన భారీ వరద ప్రవాహానికి తుంగభద్ర ప్రాజెక్టులో 19వ నంబర్ గేటు కొట్టుకుపోవడం రైతాంగంలో తీవ్ర ఆందోళన కలిగించిందని గుర్తుచేశారు. రాయలసీమతో పాటు కర్ణాటక ప్రాంతంలో సుమారు 12 లక్షల ఎకరాలు అప్పటికే సాగులో ఉన్నాయని తెలిపారు. గేటు కొట్టుకుపోవడంతో డ్యాంను ఖాళీ చేయడం తప్ప మరో మార్గం లేదని కొందరు సూచించాలన్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని నీటిపారుదల నిపుణుడు కన్నయ్య నాయుడిని ఆహ్వానించి పరిస్థితిని పరిశీలింపజేశారన్నారు. నీటి ప్రవాహం కొనసాగుతున్నప్పటికీ స్టాప్‌లాక్ ద్వారా నీటి ప్రవాహాన్ని నియంత్రించవచ్చని ఆయన చేసిన సూచన మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారన్నారు. స్టాప్‌లాక్ ఏర్పాటు ద్వారా పరిస్థి తిని అదుపులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ పాత గేట్లు పూర్తిగా దెబ్బతిన్నందున మొత్తం 33 గేట్లను మార్చివే యాలని సిఫార్సు చేసిందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా కింద రూ.51 కోట్ల నిధులను కేటాయించారన్నారు. అలాగే కర్ణాటక ప్రభుత్వం కూడా తన వాటా నిధులను విడుదల చేయడంతో తుంగభద్ర డ్యామ్ బోర్డు ఆధ్వర్యంలో టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభించారని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రికార్డు స్థాయిలో ఆరు నెలల్లోనే గేట్ల అమరిక పూర్తి చేయడం దేశ చరిత్రలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఓ రైతుబిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల ఇబ్బందులు బాగా తెలుసని, వెనుకబడిన ప్రాంతాల రైతులపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో సకాలంలో నిధులు కేటాయించి పనులు వేగంగా పూర్తి చేసేందుకు దార్శనిక నాయకుడిగా వ్యవహరించారన్నారు. అలాగే మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో నిర్ణయించిన గడువు కంటే ముందుగానే పనులు పూర్తయ్యాయని కొనియాడారు. గేట్ల ఏర్పాటుతో తుంగభద్ర నీటి సరఫరాకు శాశ్వత భద్రత కల్పించబడిందన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఒకే వేదికపైకి తీసుకువచ్చార ని గుర్తుచేశారు. నేడు అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ప్రజా ప్రయోజనానికి తోడ్పడటం ఆనందకరమైన విషయమన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు పునరుద్ధరణ మూడు రాష్ట్రాల మధ్య సమన్వయం, అభివృద్ధి దృక్పథానికి ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే కాలువ పేర్కొన్నారు.